# పెన్ పవర్
## ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా





# అరచేతిలో ప్రాణం...
## తప్పదు ఈ ప్రయాణం...

**వర్షాకాలంలో కంప రేగుల గ్రామం వెళ్లాలంటే కొండవాగులు దాటాల్సిందే**

**కొయ్యూరు పెన్ పవర్ జూలై 20**

అరచేతిలో ప్రాణం పెట్టుకునే అయినా సరే ఆ గ్రామ గిరిజనులకు కొండ వాగు దాటి ప్రయాణం చేయాల్సిందే. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని శరబన్నపాలెం దరి కాలవ అవతల గల కంప రేగుల గ్రామ గిరిజనులకు ఏ చిన్న అవసరం వచ్చిన నిత్యవసర సరుకులకు కావాల్సి వచ్చిన దగ్గరలోని శరబన్నపాలెం రావాల్సిందే అయితే గతవారం రోజులుగా

తరువాయి 4లో..



# రెండురోజులుగా పొంగిపోర్లుతున్న గెడ్డలు...!

**వాగులతో స్తంభించిన .50గ్రామాలకు జనజీవనం..!**

**శరభన్నపాలెం, చింతపల్లి రూట్లలో నిలిచిన రాకపోకలు...**

**ఎటుపక్క వాహనాలు.. అటువైపే నిలిచిన వైనం..**

**కొయ్యూరు,పెన్ పవర్ జులై 20:**

అల్పపీడన ప్రభావంతో రెండు రోజులుగా భారీ వర్షాలు కురవటంతో గెడ్డలు, వాగులు పొంగి పలు ప్రధాన రహదారుల రోడ్లు, వంతెనల పక్క డైవర్షన్లు కొట్టుకుపోయి పూర్తిగా జన జీవనం స్తంభించి దాదాపు 50గ్రామాలకు పైగా రాకపోకలు నిలిచిపోయాయి. ఈ భారీ వర్షాల ప్రభావంతో నడింపాలెం, మాకవరం-రామరాజు పాలెం ల మధ్య కొత్తగా నిర్మించే (బ్రిటిష్ కాలం నాటి వంతెనల పైన ) భారీ వంతెనల పక్క రోడ్డు డైవర్షన్లు పూర్తిగా కొట్టుకుపోవటంతో జనజీవనం స్తంభించింది. దింతో నర్సీపట్నం, పాడేరు డిపాల్లో నుండి నడిచే బస్సులు, ఆటోలు, ఇతర వాహనాలు ఎటు వైపు ఉన్నవి అటే నిలిచి పోయిన పరిస్థితి ఏర్పడింది.ఇదే పరిస్థితి లో కొయ్యూరు -కాకరపాడు వద్ద గెడ్డ వంతెన పై నుండి తుఫాన్ గెడ్డనీటి ప్రవాహం తో గెడ్డ ఉధృతికి వంతెన దాటివెళ్లే పరిస్థితి లేక పూర్తిగా రాకపోకలు నిలిచి ఎటు వైపు బస్సులుఅటే నిలిచిన పరిస్థితి నెలకొంది. దింతో

తరువాయి 4లో..

## పీఎం జన్ మన్ నిధులతో వంతెన నిర్మాణం వెంటనే చేపట్టాలి

*వంతెన లేక జలదిగ్బంధంలో గిరి గ్రామాలు,*
*వరదలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు*
*లక్ష్మీపురం పంచాయితీలో*
*11 వంతెనాల నిర్మాణం చేపట్టాలి.*
*-లక్ష్మీపురం సర్పంచ్ కొర్ర త్రినాథ్.*



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 20**

భారీ వర్షాలకు ప్రతీ యేటా లక్ష్మీపురం, బుంగాపుట్టు పంచాయతీలలో వరద ఉధృతికి వాగులు వంకలు పొంగిపొర్లుతూ వుంటాయి. వర్ష కాలంలో ఈ సరిహద్దు ప్రాంత ప్రజలు జలదిగ్బంధంలో చిక్కుకొని గ్రామాలలో ఉండాల్సిందే. స్వాతంత్ర్యం వచ్చి 76యేలు దాటినప్పటికీ గిరిజనుల సమస్యలన్నీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసే జన్ మన్ నిధులతో వంతెన నిర్మాణం చేపట్టాలని పంచాయతీ సర్పంచ్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా, ముంచంగిపుట్టు మండలం, లక్ష్మీపురం పంచాయతీ సర్పంచ్ కొర్ర త్రినాథ్ శనివారం వరద ఉధృతి ప్రాంతాలకు పర్యటించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. లక్ష్మీపురం సరిహద్దు ప్రాంతంలో నిర్మాణ దశలో ఉన్న వంతేనాలు త్వరతగతిన పూర్తిచేయాలని, లక్ష్మీపురం, ముంతగుమి, బిరిగూడ పెద్ద వంతేనాలు పూర్తయితే బుంగాపుట్టు వరకు ప్రజల రాకపోకులకు రోడ్డు సదుపాయం అనువుగా ఉంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం జన్ మన్ స్కీమ్

తరువాయి 4లో..



# భక్తులతో పులకించిన సింహగిరి

**హరినామ గోవింద నామ స్మరణలతో మారుమ్రోగిన గిరి ప్రదక్షిణ**

**లక్షలాదిగా తరలివచ్చిన భక్తులు కరుణించిన వరుణుడు**

**విశాఖ తూర్పు**
**పెన్ పవర్ జూలై 20**

ఏటా సింహాచలం క్షేత్రములు ఆషాడ శుద్ధ చతుర్థి నాడు సింహగిరి ప్రదక్షిణ పౌర్ణమి నాడు స్వామిని దర్శించుకోవడం వస్తుంది ఈ క్రమంలో ఈ సంవత్సరం అధిక సంఖ్యలో భక్తులు తొలి పావించవద్దు కొబ్బ రికాయ కొట్టి గిరి ప్రదర్శనకు శ్రీకారం చుట్టారు. కథ మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు భక్తుల రాక ప్రశ్నార్థకంగా మారింది శుక్రవారం రాత్రి నుండి

తరువాయి 4లో..







# జలదిగ్బంధంలో గిరి గ్రామాలు

**బిక్కుబిక్కుమంటూ గడుపుతున్న ప్రజలు**
**భారీ వర్షాలకు కడుతులలో నేలకొరిగిన భారీ వృక్షం**
**దారేలా, బరడ, జోలపుట్టు, బాబుసాల పంచాయితీలో నీట మునిగిన పంట పొలాలు.**
**ప్రభుత్వము ఆదుకోవాలంటున్నా రైతులు...**

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 20**

మన్య ప్రాంతాన్ని భారీ వర్షాలు వణికిస్తున్నాయి. భారీ వర్షాలతో జన జీవనం స్తంభించిపోయింది. ముంచంగిపుట్టు శనివారం సంతలో వ్యాపార లావాదేవీలు స్తంభించి పోయాయి. భారి వర్షాలతో వరద ఉధృతికి వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. అత్యవసర పరిస్థితుల్లో రాకపోకలు కొనసాగించే వాహన చోదకులు నరకమనుభవిస్తున్నారు. కుండపోత వర్షంతో గిరిజనులు ఇండ్లలోనే బిక్కుబిక్కుమంటూ దాక్కున్న పరిస్థితి నెలకొంది. వారం రోజులుగా వర్షాలు కురుస్తున్నప్పటికీ శుక్ర,శనివారల్లో అతి భారీ వర్షాలు కురిసాయి. దీనివల్ల రైతుల పంట

తరువాయి 4లో..

## శిధిల వ్యవస్థకు చేరుకున్న చామగడ్డ బ్రిడ్జి

**బిక్కుబిక్కుమంటూ వంతెన పై రాకపోకలు**
**వంతెన కూలితే 30 గ్రామాలకు రాకపోకలకు బంద్**



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్ జులై 20:**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం వంచుల పంచాయతీలోని చామగడ్డ గ్రామంలో పురాతన వంతెన గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రమాదకరంగా మారింది.ఈ వంతెన కూలడానికి సిద్ధంగా ఉంది.ఈ వంతెన గుండ నిత్యం అనేక వాహనాలు రాకపోకలు సాగిస్తూ ఉంటాయి. రోడ్డుకు కంకర వేసి వదిలేసినప్పటికీ వర్షానికి అది కూడా చిద్రమైంది.ఈ బ్రిడ్జి ఎప్పుడు కూల్తుందోనని భయపడుతూనే వంతెనగుండ

తరువాయి 4లో..

# సీలేరు జలాశయాలు జలకళతో కళకళలు..

**జెన్ కో ఈఈ ప్రభాకరరావు**



**గూడెం కొత్తవీధి,**
**పెన్ పవర్ జులై20**

అల్లూరి సీతారామరాజు జిల్లా సీలేరు నదీ పరివాహక ప్రాంతంలో వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు సీలేరు కాంప్లెక్సు పరిధిలోని జలాశయా ల్లో నీటి మట్టాలు పెరుగుతున్నాయి. అన్ని జలాశయాలు జలకళతో కళకళలాడుతున్నాయి. ఈ ఏడాది జూన్ నెలాఖరుకు జలాశయాలన్నీ అడుగంటాయి.ఈ తరుణంలో అల్పపీడన ప్రభావంతో వారం రోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తుండడంతో జలాశయాల నీటి మట్టాలు క్రమంగా పెరుగుతున్నాయి. సీలేరు కాంప్లెక్సు పరిధిలో జోలాపుట్ జలాశయం నీటితో మాండ్ విద్యుత్ కేంద్రంలో 120 మెగావాట్ల విద్యుదుత్పత్తి చేస్తారు. ఈ జలాశయం గరిష్ట నీటి మట్టం 2,750 అడుగులు కాగా ప్రస్తుతం నీటి మట్టం 2708.50 అడుగులకు చేరింది. ఇది ఆంధ్రా, ఒడిశా ఉమ్మడి ప్రాజెక్టు. ఇక్కడ విద్యుదుత్పత్తి

తరువాయి 4లో..

# మూతపడ్డ వైఎస్ఆర్ పార్టీ కార్యాలయాలు

**పార్టీ రంగు మారనున్న కార్యాలయాలు!?-టిడిపి జనసేన పార్టీల వైపు మొగ్గు చూపుతున్న కార్పొరేటర్లు**

**కార్పొరేటర్ రాకతో వార్డు అధ్యక్షలు నాయకుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారనుందా!**



**విశాఖ తూర్పు పెన్ పవర్ జులై 20**

జీవీఎంసీపై పట్టు సాధించేందుకు కూటమి నేతలు వ్యూహాలు చేస్తూ వైసిపి నేతలను తమ పార్టీలలో చేర్చుకునేందుకు పచ్చ జెండా ఊపనున్నారు. దానికి నిదర్శనంగా వైసిపి కార్యాలయాలను మూసివేసి ఫ్లెక్సీలను తొలగించి కొత్త రంగులతో సిద్ధం గా ఉన్నారు. నిన్నటి వరకు కళకళలాడుతున్న పార్టీ కార్యాలయాలు వైసిపి రంగులు తుడిపివేయడంతో వార్డులలో ప్రజలు వారి రాక

తరువాయి 4లో..



# డమ్మీ డాక్టర్ వైద్యం నిండు ప్రాణం బలి...

**బయటపడుతున్నవి ఒకటి రెండే**
**తెలియకుండా ఉన్నవి మరెన్నో**
**మెడికల్ షాప్ పేరుతో వైద్యం బ్లడ్ టెస్ట్‌లు**
**- పట్టించుకోని అధికారులు**

**కురుపాం: పెన్ పవర్ జూలై 20**

ఏజెన్సీలో అర్హత లేకుండా వైద్యం చేయడం, రక్త పరీక్షలు చేయడం దోచుకోవడం, పేషంట్ ప్రాణాలు పోతే తప్పించుకోవడానికి దారులు వెతుక్కోవడం సాధారణం అయి పోయింది, కురుపాం మండలం గుమ్మ గ్రామానికి చెందిన లాభాల

తరువాయి 4లో..

మూడవ పేజీ తరువాయి

# అరచేతిలో ప్రాణం...

## తప్పదు ఈ ప్రయాణం...

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు శరబన్నపాలెం గడ్డ పొంగి ప్రవహిస్తుంది. అయితేకంప రేగుల గ్రామానికి చెందిన రత్నం అనే మహిళ అత్యవసర పరిస్థితుల్లో నిత్యావసరకులకై శరబన్న పాలెం వచ్చి తిరుగు ప్రయాణంలో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని గడ్డ దాటడం సూపర్ లను భయకంపితులకు గురిచేస్తుంది.

# రెండురోజులుగా పొంగిపోర్లుతున్న గెడ్డలు...!





మండల కేంద్రమైన కొయ్యూరు లో పనిచేసే ఉద్యోగులు, వ్యాపారులు, ఇతర జనజీవనం ఎక్కడ వారక్కడే ఉండవల్సి వచ్చింది. శుక్రవారం తుఫాన్ ప్రభావం పెరిగి శనివారం సాయింత్రం వరకు ఆ పరిస్థితి ఉండటంతో గెడ్డల ఉదృతి తగ్గక రాకపోకలు నిలిచిపోయాయి. గెడ్డల ప్రవాహం వల్ల ఎటువంటి ప్రాణహాని లేదని, భారీ వర్షాలకు భారీగా వాణిజ్య పంటలకు నీటి నిల్వతో పంట దెబ్బతిన్నట్టు రెవిన్యూ అధికార్లు తెలిపారు.

**అంతాడ –దేకురాయి రోడ్డు లో విరిగి పడిన కొండచరియాలు...:** రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు విరిగిపడి పడటంతో నిత్యం రద్దీగా ఉండే అంతాడ –దేకురాయి ల మధ్య రోడ్డులో రాకపోకలకు తీవ్ర ఇబ్బంది ఏర్పడింది. ఇటీవలే ఆ గ్రామ సర్పంచ్ సుర్ల చంద్రరావు ప్రత్యేక చొరవ తీసుకొని జెసిబి సహాయంతో గోతులదేరిన ఆయా రోడ్డుమరమ్మత్తు చేయించగా, మరలా ఇదే రోడ్డుపై ఈ తుఫాన్ వర్షలకు ఇరుపక్కల కొండచరియలు విరిగి రాకపోకలకు అంతరాయం ఏర్పడిందని ఆయా గ్రామాల ప్రజలు తెలిపారు. 10గ్రామాల ప్రజలకు ఈ తుఫాన్ తో ఇబ్బంది కలిగినట్టు ఆయా గ్రామాల ప్రజలు తెలియజేసారు. చిట్టింపాడు, మూలపేట, బుధరాళ్ల, చింతలపూడి తదితర రహదారులు ఈ వర్షాలకు బాగా శిదిలావస్థకు చేరినట్టు తెలిపారు.

## సీలేరు జలాశయాలు

# జలకళతో కళకళలు..

అనంతరం విడుదలైన నీరు బలిమెల జలాశయంలో వచ్చి చేరుతుంది. బలిమెల జలాశయం గరిష్ట నీటి మట్టం 1,516 అడుగులు కాగా ప్రస్తుతం 1,452,70 అడుగులకు పెరిగింది. గుంట వాడ జలాశయం గరిష్ట నీటి మట్టం 1360 అడుగులు కాగా ప్రస్తుతం 1,345 అడుగులకు చేరింది. డొంకరాయి జలాశయం గరిష్ట నీటి మట్టం 1037 అడుగులు కాగా, ప్రస్తుతానికి 1006.90 అడుగులకు పెరిగింది. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు సీలేరు కాంప్లెక్సులో 3 టీఎంసీల నీటి నిల్వలు పెరిగాయని సీలేరు ఏపీ జెన్కో ఈఈ ప్రభాకరరావు తెలిపారు. రానున్న ఆగస్టు, సెప్టెంబర్లో సీలేరు నదీ పరివాహక ప్రాంతంలో భారీ వర్షాలు కురిస్తేనే బలిమెల జలాశయంలో ఆశించిన స్థాయిలో నీటి నిల్వలు చేరుతాయని జెన్ కో ఈఈ ప్రభాకరరావు తెలిపారు.

## పీఎం జన్ మన్ నిధులతో

## వంతెన నిర్మాణం వెంటనే చేపట్టాలి



ద్వారా బిడ్జీలు, రోడ్లు మంజూరు చేసి లక్ష్మీపురం గ్రామ పంచాయితీ పరిధిలో 11 గ్రామాలకు వంతేనాలు నిర్మించాలని, పంచాయతీలో19 గ్రామలు ఉంటే 17 గ్రామాల్లో పీవిటిజీ లు నివసిస్తున్నారన్నారు. వర్షాకాలంలో వ్యవసాయ పనులకు వెళ్ళలన్న, అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రికి వెల్లాలన్న వరద ఉధృతి వల్ల చాలా కష్టంగా ఉంటుందన్నారు. గత ప్రభుత్వా హయంలో స్పందనలో జిల్లా కలెక్టర్, ప్రాజెక్ట్ అధికారి వారికి, ప్రజా ప్రతినిధులకు అనేక సార్లు వినతి పత్రాలు సమర్పించిన ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. ఈ కొత్త ప్రభుత్వం ప్రజల కష్టం గుర్తించి అవసరమైన ప్రాంతాల్లో రోడ్లు, బిడ్జీలు మంజూరు చేసి నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. గురువారం పడిన భారీ వర్షాలకు కొడాపుట్టు గ్రామంలో ఒక మహిళకు గెడ్డ కొట్టుకు పోతుండిందని, గ్రామస్తులు ఉండటంతో ఆమెను రక్షించారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు పీవిటిజి ఆది వాసుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

## జలదిగ్బంధంలో

# గిరి గ్రామాలు







పొలాలన్నీ నీట మునిగి, పంటలన్నీ ధ్వంసం అవుతున్నాయి. ముంచంగిపుట్టు మండలంలో కురుస్తున్న భారీ వర్షాలకు లక్ష్మీపురం, బుంగాపుట్టు, బూసిపుట్టు పంచాయతీల గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. కొండలో వాగులో ప్రవహిస్తున్న వరద నీరు గ్రామాలలో చొరబడడంతో, గిరిజనులు బిక్కుబిక్కుమంటూ ఇండ్ల నుంచి బయటికి రాని పరిస్థితి నెలకొంది. భారీ నుండి అతి భారీ వర్షం కురుస్తుండడంతో మత్స్యగెడ్డ ప్రవాహిత నీటిపై ఆధారపడి ఉన్న జోలాపుట్ రిజర్వాయర్ 2710.45 అడుగులకు నీటిమట్టం పెరిగాయి. ఒడిస్సా సరిహద్దు ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాల వల్ల వరదతో డుడుమ జలాశయంలో నీటి నిలువలు భారీగా పెరిగాయి. వర్షాలతో గిరి గ్రామాలన్నీ వాగులు, వంకలు, గెడ్డ వరద ఉధృతితో ప్రవహించడంతో త్రాగు నీరు కూడ ప్రజలకు దొరకని పరిస్థితి నెలకొంది. మట్టి రహదారులన్నీ కొట్టుకుపోతున్నాయి. వర్షాల వల్ల వంతెనలు దాటి వరద నీరు ప్రవహిస్తుంది. లక్ష్మీపురం పంచాయతీ ముంచంగిపుట్టు మండలం జోలాపుట్టు సచివాలయ పరిధిలోగల పోలిపుట్, కడుతుల, మొంజాపుట్టు, జఫ్ఫారు గ్రామాలతోపాటు దోడిపుట్టు, వనుగుమ్మ పంచాయితీ పరిధిలో గల తలబిరాడ,కుమ్మిపుట్టు, వనుగుమ్మ గ్రామాలలో గల పంట పొలాలన్నీ నీటి మునిగాయి. కొన్ని పొలాలు వరద ఉధృతికి కొట్టుకుపోయాయి. కడుతుల గ్రామ జంక్షన్ వద్ద గల భారీ మామిడి చెట్టు వర్షాలకు నెలకొరిగాయి. ఆ సమయంలో ఆ పరిధిలో ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని కడుతుల గ్రామస్తులు రాంబాబు, కృష్ణ తెలిపారు. వర్ష బీభత్సానికి లోతట్టు గ్రామాలన్నీ జలమయ మయ్యాయి. వర్షాలు ఇలానే కొనసాగితే వరదలతో పాటు కొండ చరియలు విరిగి పడే అవకాశాలు ఉన్నాయని గిరి ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. మండలంలో గల బిరిగూడ, కొడపుట్టు, మాలగుమ్మి, ఉబెంగుల గెడ్డలు తీవ్ర వరద ఉధృతితో పొంగి ప్రమాదకరంగా ప్రవహిస్తున్నాయి. బరడ పంచాయితీలో బరడ గ్రామంలో సుమారు 52 ఎకరాల పొల్లాలన్ని నీటి మునిగి పంటలన్నీ ధ్వంసం అయ్యాయని, వరద ఉధృతికి కొట్టుకుపోయ్యాయని రైతులు వంతాల మోహన్, కోడ నబో, కోడా త్రినాథ్, కోడా బుద్దు, గురు, సోమ్రా అనే గిరిజన రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మండలములో గల బాబుసాల పంచాయితీల్లో భారీ వర్షాలకు పంట పొలాలన్నీ వరద ఉధృతికి కొట్టుకు పోయాయని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాంగి పద్మారావు తెలిపారు. ఇవే కాకుండా దారేల పంచాయతీ, మురళిపుట్టు గ్రామంలో 3 ఎకరాల వేరుశనగ పంట అకాల వర్షం కారణంగా ముంపుకి గురవడంతో రైతులకు తీవ్ర నష్టము వాటిల్లింది. ఈ పంట విలువ సుమారు 4లక్షలు వరకు ఆదాయం ఉంటుందని లక్ష రూపాయల వరకు పెట్టుబడి పెట్టనని, అయితే గెడ్డ ప్రభావంతో పంట నష్టపోయామని రైతులు కన్నీటి పర్యంతమయ్యారు. అకాల వర్షాల వల్ల నష్ట పోయిన రైతులకు ప్రభుత్వం నష్ట పరిహారం యిచ్చి ఆదుకోవాలని రైతులు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

# మూతపడ్డ వైఎస్ఆర్ పార్టీ కార్యాలయాలు

కూడా తగ్గించారు. కార్పొరేటర్లు నాయకులు తమ ఉనికిని కోల్పోతున్నాం అన్న భయం ఒక వైపు,పార్టీలు మారకపోతే వారి భవిష్యత్తు ఏమిటని ! భావిస్తూ భవిష్యత్తు ప్రణాళికను సిద్ధం చేసుకుంటూ పార్టీ మారేందుకు శ్రేయోభిలాషులతొ భవిష్యత్ ప్రణాళిక పై చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా ఎప్పటికీ పార్టీ మారేందుకు పక్కా ప్రణాళికలతో ముందడుగు వేస్తున్నట్లు మధ్యవర్తులతొ రాయబారాలు కొనసాగిస్తున్నారు. ఇది ఇలా ఉండగా ఉమ్మడి పార్టీల వార్డుల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలలో కార్పొరేటర్ లను పార్టీలలో చేర్చుకున్నట్లైతే వారి భవిష్యత్తు ఏమిటని ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. కార్పొరేటర్ల రాకతో పార్టీల కష్టకాలములో కష్టించి పనిచేసిన అధ్యక్షులు నాయకులు,కార్యకర్తలు వారి రాకను వీరు స్వాగతిస్తారా ! స్థానికంగా వీరు కార్పొరేటర్లకు ఎంతవరకు సహకరిస్తారన్నది వేచి చూడాలి. ఇది ఇలా ఉండగా మేయర్ పయనం ఎటువైపు! పార్టీ మారిన భవిష్యత్తు మారుతుందా!లేక పార్టీ మారకుండా వైసిపి విశ్వాసాన్ని కాపాడుకుంటారా అన్నది కోటి ఆశల ప్రశ్న !?.



## శిధిల వ్యవస్థకు చేరుకున్న

# చామగడ్డ బ్రిడ్జి



బిక్కుబిక్కుమని రాకపోకలు సాగిస్తున్నారు. ఈ వంతెన కూలితే అమ్మవారి దారకొండ పంచాయతీలో గల గొల్లపల్లి, తడకపల్లి, పెబ్బంపల్లి, జాజు పాకలు, రైలు గడ్డ, చిలకల వీధి, దుర్గం గ్రామాలతోపాటు వంచుల పంచాయతీలోని చామగడ్డ, నడుం వీధి, వజ్ర గొంది గ్రామాలకు వాహనాల ద్వారా రాకపోకలు పూర్తిగా స్తంభించిపోతాయి. గర్భిణీ స్త్రీలను ఆసుపత్రికి తరలించటానికి, అనారోగ్య సమస్యలు సంభవిస్తే కనీసం 108 అంబులెన్స్ కూడా రాలేనటువంటి పరిస్థితి ఏర్పడుతుంది. గత వైసిపి ప్రభుత్వ హయాంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అప్పటి ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి స్వయంగా ఈ వంతెనను పరిశీలించినప్పటికీ పనులైతే ప్రారంభించలేదు. గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇచ్చిన హామీ మేరకు వంతెన మరియు రోడ్డు సమస్య నెరవేరుతుందని స్థానిక గ్రామస్తులు ఎంతో ఆశగా ఎదురుచూశారు. వారి ఆశలు అడియాసలైయ్యాయి. ప్రస్తుత తెలుగుదేశం ప్రభుత్వంలోనైనా చామగడ్డ రోడ్డు వంతెన నిర్మించాలని, వంతెన కూలితే సుమారు 30 గ్రామల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వంతెన నిర్మాణానికి అధికారులు ప్రజాప్రతినిధులు కృషి చేయాలని స్థానిక చామగడ్డ గ్రామస్తులు, తెలుగుదేశం పార్టీ మండల తెలుగు యువత అధ్యక్షుడు ముర్ల కోటేశ్వరరావు కోరుతున్నారు.

# భక్తులతో పులకించిన సింహగిరి





కురుస్తున్న భారీ వర్షాలకు సింహాచలం దేవస్థానం ప్రభుత్వ యంత్రాంగం ముమ్మర ఏర్పాటు చేసినప్పటికీ వర్షాభావం వలన భక్తుల రాత ప్రశ్నార్థకంగా ఉదయ్ తెల్లవారుజాము నుండి వర్షం తరుపున ఇవ్వడంతో భక్తులు అధిక సంఖ్యలో గిరి ప్రదక్షిణకు తరలివచ్చారు. వాతావరణం సహకరించడంతో నెమ్మదిగా భక్తుల రాక ప్రారంభమై లక్షలాదిగా తరలివచ్చారు. నాలుగు గంటలకు స్వామి వారి పుష్ప రథం భక్తుల హర్షద్వానాలు వేదమంత్రాలు నడుము ప్రారంభమైంది. ఎక్కడికక్కడ పోలీసు పక్క ప్రణాళికతో ఏర్పాట్లును చేశారు. త్రాగునీరు తీర్థప్రసాదాలు. దారిపొడుగున స్వచ్ఛంద సంస్థలు ఏర్పాటుచేసిన ప్రసాద వితరణ కార్యక్రమాలు భక్తులకు తమ సేవలను అందించారు. చిన్నపిల్లలతో యువకులు, గ్రామాల నుండి తరలివచ్చిన భజన బృందాలతొ ఆ ప్రాంతమంతా భక్తి పరవశంతో భక్తులు గిరి ప్రదక్షిణ లో పాల్గొన్నారు. స్థానిక పిహెచ్సి ద్వారా వారి సేవలను సిబ్బంది అందించారు. చీకటి పడేసరికి అధిక సంఖ్యలో భక్తులు గిరిప్రదక్షిణలో పాల్గొన్నారు తెల్లవారేసరికి అప్పన్న సన్నిధికి చేరుకోనున్నారు.

## డమ్మీ డాక్టర్ వైద్యం

# నిండు ప్రాణం బలి....

సాయి కృష్ణ (32) కు ఒక్క పూట జ్వరం వస్తే తెలిసిన వాడే కదా అని నమ్మి ఎల్విన్ పేట లో ఉన్న రవి మెడికల్ షాపును సంప్రదించారు ఆయనే ఒక పెద్ద డాక్టర్ గా భావించుకొని రక్త పరీక్షలు చేసి కోర్సులు పెట్టేసి సుమారు మూడు రోజులు మందుల తరవాత ఈ నెల 14 ఆదివారం సాయికృష్ణ కు విరోచనాలు అవ్వడం తో మళ్ళీ డమ్మీ వైద్యుడు తన ప్రతాపం చూపి 15 నిమిషాల్లో పూర్తి అయ్యేలా సిలియన్ బాటిల్ పెట్టి సిలైన్ లో ఏవో ఏవో ఇంజక్షన్ లు ఇచ్చేసరికి మనిషి చలవలు కమ్మి రంగు మారిపోయేసరికి తనకారే ఇచ్చి సోమవారం శ్రీకాకుళం హాస్పిటల్ కు తరలించారు తీరా చూస్తే మార్గ మధ్యలోనే సాయి కృష్ణ మృతి చెందారు.. ఆయన మృతి తట్టుకోలేని భార్య ఏడ్చి ఏడ్చి బ్రెయిన్ స్ట్రోక్ వచ్చి ఆసుపత్రిపాలయ్యారు దీంతో ఒకవైపు ఆమెను చూసుకొని ఈ మరణం పై ఆయన చేసిన తప్పుడు వైద్యంపై ఫైట్ చేయలేని పరిస్థితి కుటుంబ సభ్యులకి ఏర్పడింది, పెళ్లి అయి రెండేళ్లు కూడా అవ్వని పరిస్థితుల్లో యువకుడు మృతి చెందటం అది కూడా వైద్యం వికటించి కోరి చంపుకున్నట్టు భావిస్తున్నారు, ఇదిలా ఉండగా గిరిజన ప్రాంతాల్లో ఇలాంటివి సాధారణమైపోయింది, ఎవరికి వారే ఇష్టానుసారంగా వాహనాలతో గ్రామాల్లో వైద్యులుగా తిరుగుతూ చలమనవుతూ అనేకమంది మరణాలకు కారకులు అవుతున్నారు కానీ వైద్య అధికారులు కానీ పర్యవేక్షణ లేకపోవడం ఒకవేళ ఉన్న కాసులకు కక్కుర్తి పడడంతో ఇలాంటి మరణాలు సంభవిస్తున్నాయి... గట్టిగా నిలబడి తప్పు చేసిన వైద్యుల్ని నిలదీయడానికి కుటుంబ సభ్యులు సంకోచించడానికి కారణం వైద్యుడు ఆ కుటుంబానికి దూరపు బంధువు లేక మధ్యలో ఉన్న కొంతమంది బ్రోకర్లు బెదిరింపులో కారణమని పలువురు భావిస్తున్నారు.. ఇప్పటికైనా ఇలాంటి సంఘటన జరిగినప్పుడు కఠిన చర్యలు తీసుకుని ఇలాంటివి పునరావృతం కాకుండా చూసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

### భారీ వర్షానికి కొత్తపాలెంలో

# ఇల్లు గోడకూలింది



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై 20**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం వంచుల పంచాయితీ కొత్తపాలెం గ్రామంలో శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి అరడ తెల్లన్న దొర,అరడ రాములమ్మ దంపతుల రేకుల ఇల్లు గోడ కూలిపోయింది.వర్షానికి ఇటుకలు తడిసి గోడ శిథిల మైనట్లు తెలిపారు.గోడ కూలేసమయంలో ఆ గదిలో ఎవరు నిద్రించకపోవడం తో పెద్ద ప్రమాదమే తప్పింది. అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి తమకు సహాయం చేయాలని అరడా తెల్లన్నదొర, రాములమ్మ దంపతులు కోరుతున్నారు.

## వరి నాట్లు వేసిన ఎంపీపీ బోయిన కుమారి



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై 20**

గత వారం రోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తుండటంతో మండలంలోని గిరిజనులు తమ వ్యవసాయ పొలాల్లో వ్యవసాయ పనుల్లో నిమాగ్నమయ్యారు.గూడెం కొత్త వీధి ఎంపీపీ బోయిన కుమారి సైతం వ్యవసాయ పనుల్లో పాల్గొంటున్నారు. బోయిన కుమారి స్వగ్రామమైన మొండిగడ్డ పంచాయితీ మొండికోట గ్రామంలో వారి వరి పొలంలో వరి నాట్లు వేస్తూ కనిపించారు. ఆమెను పలకరించగా ప్రజా ప్రతినిధిని అయినా తొలుత రైతు బిడ్డనేనని, అందుకే వ్యవసాయ పనిబాట్లులో పాల్గొంటున్నానని తెలిపారు. మండలంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మండలంలోని గిరిజనులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## సొంత పొలంలో వరి నాట్లు చింతపల్లి జడ్పీటిసి పోతురాజు బాలయ్య



**చింతపల్లి ,పెన్ పవర్, జూలై 20**

గత వారం రోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తుండటంతో మండలంలోని గిరిజనులు తమ వ్యవసాయ పొలాల్లో వ్యవసాయ పనుల్లో నిమాగ్నమయ్యారు. చింతపల్లి జడ్పీటిసి పోతురాజు బాలయ్య సైతం వ్యవసాయ పనుల్లో పాల్గొంటున్నారు. స్వగ్రామంలో వరి పొలంలో వరి నాట్లు దగ్గరుండి చేయిస్తున్నారు ప్రజా ప్రతినిధిని అయినా, తొలుత రైతు బిడ్డనేనని, ఉపాధ్యాయునిగా రిటైర్మెంట్ అయిన,అందుకే వ్యవసాయ పనిబాట్లులో పాల్గొంటున్నానని తెలిపారు. మండలంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మండలంలోని గిరిజనులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## వర్షాలు కురుస్తున్నాయి అప్రమత్తంగా ఉండండి

### జీకే వీధి ఎంపీటీసీ పసుపులేటి నాగమణి

**గూడెం కొత్త వీధి పెన్ పవర్ జూలై 20**



అల్లూరి సీతారామరాజు జిల్లాలో గత మూడు రోజుల నుండి భారీ వర్షాలు కురుస్తున్నాయని కావున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గూడెం కొత్త వీధి ఎంపీటీసీ పసుపులేటి నాగమణి ఒక ప్రకటనలో తెలిపారు. వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్నాయని కావున వాగులు దాటేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. వరద ఉధృతి ఎక్కువగా ఉంటే దయచేసి కాలువలు దాటడానికి ప్రయత్నం చేయవద్దు అని విజ్ఞప్తి చేశారు. అలాగే మట్టి ఇళ్లు, రేకుల ఇల్లులలో గోడలు వర్షానికి తడిసి కూలే ప్రమాదం అధికంగా ఉందని కావున జాగ్రత్తగా ఉండాలని అన్నారు. తడిసిన విద్యుత్తు స్తంభాలను ముట్టుకోవద్దని తడి వలన విద్యుత్ స్తంభాలలో కరెంటు సప్లై అయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. వరి నారుమళ్లు వర్షానికి నీట మునిగాయని అధికారులు నష్టపరిహారం అందించేందుకు కృషి చేయాలని కోరారు.అధికారులు ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని నాగమణి కోరారు.

# పోటెత్తిన భక్తజన సందోహం

### ప్రముఖ పుణ్య క్షేత్రమైన సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి దేవస్థానం

### గిరి ప్రదక్షిణకు శనివారం ఉదయం నుంచే బారులు తీరిన భక్తులు

**విశాఖ సిటీ, ఫన్ పవర్, జూలై 20**

పుణ్య క్షేత్రమైన సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి దేవస్థానం శనివారం ఉదయం 11.00గం.ల ప్రాంతంలో గోశాల జంక్షన్ వద్ద మరింత ఎక్కువగా కనిపించిన రద్దీ శనివారం సాయంత్రం 4.00 గం.లకు కొండ దిగువన తొలిపావంచా ( కొండ ఎక్కే మొదటి మెట్టు) వద్ద నుంచి పుష్పరథం ప్రారంభం అయినా నేపథ్యం లో తొలిపావంచా వద్ద కొబ్బరి కాయలు కొట్టి, గిరి ప్రదక్షిణను ప్రారంభించిన వేలాది మంది భక్తులు చిరు జల్లులు కురుస్తున్నా ప్రదక్షిణ గావిస్తున్న భక్తులు వాతావరణం తెరుపివ్వ డంతో మధ్యాహ్నం సమయానికి భక్తులు మరింత పెరిగారు, అధికార యంత్రాంగం. గోవింద నామస్మరణతో మార్మోగు తున్న గిరి ప్రదక్షిణ మార్గాలు, శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామిని స్మరించుకుంటూ ముందుకు సాగుతున్న



భక్తులు,భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేసిన జిల్లా యంత్రాంగం, జీ.వీ.ఎం.సి, దేవాదా య,పోలీస్, వైద్య ఆరోగ్య తదితర శాఖలు,



భక్తులకు అల్పాహారాన్ని అందిస్తున్న పలు స్వచ్ఛంధ సంస్థలు,తాగునీరు, పారిశు ధ్యం, తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేసిన జీ.వీ.ఎం.సి అధికారులు ప్రత్యేక వైద్య శిబిరా లను ఏర్పాటుచేసి భక్తులకు అవసరమైన మందులను పంపిణీ చేస్తున్న వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది.సింహాచలం వరకు భక్తులు చేరుకునేలా ప్రత్యేక బస్సులను నడుపుతున్న ఆర్.టి.సీ.గిరి ప్రదక్షిణలో ఎటువంటి అవాంఛ నీయ సంఘటనలకు తావులేకుండా ముందస్తు చర్యలు చేపట్టిన పోలీస్ యంత్రాంగం కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి భక్తుల రాకపోకలను పర్యవేక్షిస్తున్న పోలీస్ అధికారులు.

## ఉధృతంగా పొంగి పొర్లు తున్న గెడ్డలు..

## పూర్తిగా యూ. చీడిపాలెంకు స్తంభించిన రాకపోకలు..!

### గెడ్డ అవతాలే 24 గ్రామాల ప్రజల జీవనం..

### వంతెన కోసం 3దశాబ్దాలు గా పోరాటం.. అయినా స్పందించని ప్రభుత్వాలు.



**కొయ్యూరు,పెన్ పవర్ జూలై 20**

రెండు రోజులుగా కురిస్తున్న భారీ తుఫాన్ వర్షాలకు యూ. చీడిపాలెం వద్ద గెడ్డ ఉదృతి కి పొంగి పొర్లుతుంది. గెడ్డ అవతాలే ఉన్న 24 గ్రామాల ప్రజలకు, ఇక్కడ పి హెచ్ సి తో పాటు పాఠశాలలు, ఇతర సచివాలయ సిబ్బందికి ఈ గెడ్డ దాటివెళ్లాలన్న, రావాలన్న భాహ్య ప్రపంచంతో తెగిన పరిస్థితి. కొయ్యూరు మండలం నకు 125 కిలోమీటర్లు దూరంలో ఉన్న యూ. చీడిపాలెం సమీప గెడ్డ రెండు రోజుల తుఫాన్ వర్షం ఉదృతికి రోడ్డు పూర్తిగా 15అడుగుల లోతున పొంగి పొర్లుతుండటంతో గెడ్డ అవతల నున్న యూ. చీడిపాలెం ఈ పంచాయతీకి చెందిన 24గ్రామాలకు బైట ప్రపంచంతో సంభందం పూర్తిగా తెగిపోయే పరిస్థితి ఏర్పడింది. గత వారం రోజులుగా ఈ గెడ్డ దాటి వెళ్ళేలేక ఇప్పటికే తీవ్ర అవస్థలుపడుతున్నా పరిస్థితి లో గత రెండు రోజులుగా తుఫాన్ తాకిడికి ఈ గెడ్డ పొంగిపొర్లుతున్న పరిస్థితి మరో మూడు రోజులైతేనే గాని తాము. నిత్యావసర సరుకులు తెచ్చుకోవాలన్న వేరే మార్గం లేదు సరికదా! ఏ అత్యవసర పరిస్థితి లోనైనా ఈ గెడ్డ దాటి రాక తప్పదు. దింతో యూ. చీడిపాలెం గెడ్డ ఉదృతి తో ఆయా ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నట్టు తెలుపుతున్నారు.

**యూ. చీడిపాలెం గెడ్డపై వంతెన ఏమైనట్టు..?**

యూ. చీడిపాలెం వద్ద గెడ్డ పై వంతెన నిర్మాణానికి 2 కోట్లు రూపాయలు మంజూరైనట్టు అధికార్లు, ప్రజాప్రతినిధులు ప్రకటనలిచ్చి సంవత్సరాలు దాటినా నేటికీ నిర్మించకపోవటం పట్ల యూ. చీడిపాలెం పంచాయతీ ప్రజలు ఆరోపిస్తున్నారు. గత మూడు దశాబ్దాలుగా ఎటు ఎమ్మెల్యే, ఎం పి లతో పాటు అధికారులు సైతం ప్రకటించిన కార్యరూపం దాల్చలేకపోవటం పట్ల ఆయా గ్రామాల గిరిజనులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.తక్షణమే అధికార్లు స్పందించి తమ గ్రామాలకు సక్రమంగా వెళ్లి వచ్చే విధంగా తక్షణమే ఈ గెడ్డ పై వంతెన నిర్మించాలని ఆయా యూ. చీడిపాలెం పంచాయతీ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## బిజెపి గాజువాక కార్యదర్శిగా ఒమ్మి నియామకం





**గాజువాక పెన్ పవర్, జూలై 20**

కేంద్ర ప్రభుత్వ విధానాలు అభివృద్ధి ఆకర్షితులై భారీ సంఖ్యలో నేడు దేశ యువత బిజెపిలో చేరడం అందరికీ విధితమే .బిజెపిలో చేరిన యువతకు కండువాలు వేసి కేఎన్ఆర్ పార్టీలోకి ఆహ్వానించారు. గాజువాక పంతులు గారి మేడ బిజెపి కార్యాలయంలో కొత్త గాజువాక మండల అధ్యక్షుడు గూంటూరు శంకరరావు ఆద్వర్యంలో మండల కార్యదర్శిగా నియమితులైన ఒమ్మి రంగనాయుకులుకి నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు చేతులమీదుగా నియామక పత్రం అందజేసారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. రంగనాయకులు ఆద్వర్యంలో పార్టీలో చేరిన సురేష్ ,రామకృష్ణలకు కేఎన్ఆర్ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానం పలికారు. ప్రధాని మోదీ సుపరిపాలనకు ఆకర్షితులైన యువకులు పార్టీలో చేరుతున్నారని , కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియజేయాలని కేఎన్ఆర్ అన్నారు. ఆగస్టు మొదటి వారం నుండి గాజువాక ఇరవై వార్డుల్లో కార్యవర్గ సమావేశాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. కార్యక్రమంలో నాయకులు పి నాగేశ్వరరావు,బొత్స దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# హారర్ ఎలిమెంట్స్ వుండే సినిమా విరాజ

### ఆగష్టు 2న విడుదల హీరో వరుణ్ సందేశ్







**విశాఖ సిటీ, పెన్ పవర్, జులై 10**

విరాజీ సినిమా యూనిట్ శనివారం విశాఖలో సందడి చేసింది.ఎం3 బ్యానర్ పై కొత్త బంగారు లోకం ఫేమ్ వరుణ్ సందేశ్జ హీరోగా, నీలగిరి ఆదిత్య నాథ్ హర్ష దర్శకత్వంలోమహర్షి కొండ ల సమర్పణలోయూత్ ఫుల్ డిఫరెంట్ కథతో వస్తున్న సినిమా విరాజి చిత్రం. ఈ చిత్రం ప్రమో షన్ లో భాగంగా విశాఖ బీ.చ్ రోడ్ వైఎంసియే వద్ద వినూత్న రీతిలో ప్రమోషన్లో భాగంగా ప్రెస్ మీట్ నిర్వహించారు.హీరో వరుణ్ సందేశ్ మాట్లాడుతూ, ఈ సినిమా ఆగస్టు 2న విడుదల అవుతుందని తెలిపారు. ఎబె నజీర్ పాల్ సంగీతం అందరినీ ఆకట్టుకుంటుం ది అన్నారు. హ్యాపీ డేస్ సినిమాలో చందు పాత్రకు ప్రేక్షకులు బాగా కనెక్ట్ అయ్యారు. కామెడీ యాక్షన్వుంటుం ది. సమాజంలో జరిగే విషయాలు సినిమాలో వున్నాయి. ప్రమోషన్లకు మంచి స్పందన వస్తుం ది. హారర్ ఎలిమెంట్స్ వుంటాయి. మంచి సందేశం కూడా వుంటుంది. ప్రేక్షకులు ఎప్పుడు మంచి సినిమాలు ఆదరిస్తా రు. లవర్ బాయ్ పాత్రలు చేసే వయసు అయి పోయింది అని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఈ సినిమాలో నటనకు ఆస్కారం వుంది, తనకు పాత్రలే ప్రధానం హీరో లేదా విలనా అన్నది ముఖ్యం కాదు అని స్పష్టం చేశారు. తనకు చిన్నప్పటి నుంచి విశాఖతో అనుబంధం వుంది అన్నారు. సీతమ్మదారలో అమ్మమ్మ ఇంట్లో సెలవులు గడిపాను అని గుర్తు చేసుకున్నారు. ఈ సినిమా కుటుంబ సమేతం గా అందరూ చూడదగ్గ సినిమా అన్నారు. డైరెక్టర్ ఆదిత్య నాథ్ హర్ష మాట్లాడుతూ,యాని పాత్రలో వరుణ్ నటన చాలా బాగుంది అన్నా రు, ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టు కుంటుంది అన్నారు. ఈ సినిమా ఒక వినూత్న కథ, కథనంతో రూపొందించాం అన్నారు. నిర్మాత మహేంద్ర నాథ్ కొండ్ల మాట్లాడుతూ, ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల లో టూర్ లో భాగంగా విశాఖ వచ్చాం అన్నారు. ఇది చాలా మంచి సినిమా. తప్పకుండా విజయవంతం అవుతుంది అన్నారు.నటి అపర్ణ కుషాలినీ మాట్లాడుతూ, ఈ సినిమా అందరూ తప్పకుం డా చూడండి అని కోరారు. తాను విశాఖ అమ్మా యినే అని పేర్కొన్నారు.

### రాత్రి వేళలో ఘాట్ రోడ్లో

## భారీ వాహనాలు నిషేధం



**చింతపల్లి జూలై 20 పెన్ పవర్**

తుఫాను తీవ్ర ప్రభావంతో జిల్లాలో ఘాట్ రోడ్డులో భారీ వాహనాలను సాయంత్రం 7:00 నుండి ఉదయం 6 గంటల వరకు నిషేధిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ఆదేశాలు జారీ చేశారు వడ్డాది నుండి పాడేరు ,,కొక్కిరపల్లి ఘాటి చింతపల్లి,లంబసింగి నుండి డౌన్నూరు ,రంపచోడవరం,చింతూరు, మారేడుమిల్లి, ఎస్ కోట నుండి అనంతగిరి, అరుకు ఘాట్ రోడ్ లో ఉన్నాయి.

## అప్పన్న గిరి ప్రదక్షణ భక్తులకు ప్రసాదాలను పంపిణీ

### టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ



**విశాఖ తూర్పు పెన్ పవర్ జూలై 20**

పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ సింహాద్రి అప్పన్న గిరి ప్రదక్షణ భక్తులకు పెదగదిలి జంక్షన్ వద్ద టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒమ్మి సన్యారావు.పార్లమెంట్ ఎస్సీ సెల్, అధ్యక్షులు, బుడుమూరి గోవింద్.ఆధ్వర్యంలో,కౌంటర్లు ఏర్పాటుచేసి, సమోసాలు, బిస్కెట్స్, టీ, మజ్జిగ,వెజ్ బిరియాని, రవ్వ కేసరి, పులిహోర, పాలు పంపిణి చేసారు,వెలగపూడి రుద్ర ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న జనసేన పార్టీ ఉపాధ్యక్షులు కిముడు కృష్ణమూర్తి

**చింతపల్లి జులై 20 పెన్ పవర్**

అల్పపీడనం ప్రభావంతో మూడు రోజులు నుంచి కురుస్తున్న భారీ కుండ పోత వర్షం కారణంగా వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. ఈ రోజు చింతపల్లి మండలం చిన్నగడ్డ గ్రామంలో రోడ్డు పక్కనా ఉన్నటు వంటి గ్రామంలో తుపాన్ కారణం గా వరద నీరు ఇళ్లలోకి చేరుకుంది. ఈ విషయం తెలుసుకున్న జనసేన పార్టీ ఉపాధ్యక్షులు కిముడు కృష్ణమూర్తి గ్రామంలో చేరుతున్నటువంటి వరద నీరుని తప్పించే పనిలో బండిని నీ తెప్పించి వరద నీరు ఇళ్లకు చేరకుండా తప్పించడం జరిగింది ఈ యొక్క పనిలో గ్రామస్తులు సహకరించారు తుపాన్ కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి కాబట్టి ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు ధైర్యం చెప్పారు తుఫాన్ కారణంగా మీ గ్రామంలో ఏటువంటి ప్రమాదం/ ఆపద సంభవించిన మీకు సహాయక చర్యలు అందించడానికి జనసేన పార్టీ ఎప్పటికీ కృషి చేస్తుందని తెలియజేశారు.





# భక్తుల హర్షద్వానాలతో కదిలిన పుష్పరథం

## కనుల పండుగల జరిగిన గిరి ప్రదక్షిణ







**విశాఖ సిటి, పెన్ పవర్ జూలై 20**

సింహాచలం గిరి ప్రదక్షిణ సందర్భంగా తొలిపావంచా వద్ద ఏర్పాటుచేసిన శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి పుష్పరథం భక్తుల హర్షద్వానాల మధ్య అంగ రంగ వైభవంగా కదిలింది. మాజీ కేంద్ర మంత్రి, ఆలయ అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతిరాజు శనివారం సాయంత్రం 04.15గం. లకు జెండా ఊపి రథాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎస్.శ్రీనివాసమూర్తి,స్థానిక కార్పొరేటర్ పీ.వి. నర్సింహం, ఆలయ స్థానాచార్యులు డా. టి.పి. రాజగోపాలాచార్యులు భాగస్వాములయ్యారు. తొలుత ఆలయ స్థానాచార్యులు స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి పుష్పరథాన్ని ప్రారంభించారు.ఆషాడ పౌర్ణమి ముందు రోజు గిరిప్రదక్షణను దేవస్థానం నిర్వహించడంతో శనివారం తెల్లవారు జాము నుంచే వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు ఒడిశా రాష్ట్రం నుంచి భక్తులు తండోపతండాలుగా వచ్చి సింహాద్రి అప్పన్నకు నమస్కరించి గిరిప్రదక్షిణలో పాల్గొన్నారు. రాష్ట్రంలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా విశిష్టతను సంతరించుకున్న గిరి ప్రదక్షిణకు లక్షలాదిగా భక్తులు తరలివచ్చారు. గిరి ప్రదక్షిణ సుమారు 32 కి.మీ మేర కొనసాగగా, సింహాచలం నుంచి బీఆర్టీఎస్ రోడ్డు మీదుగా హనుమంతవాక జంక్షన్, తెన్నేటి పార్కు, ఎంవీపీ డబుల్ రోడ్డు, సీతమ్మధార, మాధవ ధార,ఎన్.ఏ.డీ, గోపాలప ట్నం, బుచ్చిరాజుపాలెం, ప్రహ్లాదపురం మీదుగా భక్తులు తిరిగి సింహాచలం కు భక్తులు చేరుకోనున్నారు. గిరిప్రదక్షిణతో సింహగిరి సమీపం లోని అడివివరం గ్రామంలో భక్తుల సందడి నెలకొంది. విశాఖ వాసులతో పాటు చుట్టు పక్కల జిల్లాలు,ఒడిషా నుంచి కూడా భక్తులు అధిక సంఖ్య లో గిరి ప్రదక్షిణలో పాల్గొనడటంతో సింహగిరులు గోవింద నామస్మరణతో మార్మోగింది.

### వర్షాలకు ప్రజలు

## అప్రమత్తంగా ఉండాలి

**దామనాపల్లి సర్పంచ్ కుందేరి రామకృష్ణ**



**గూడెం కొత్త వీధి పెన్ పవర్ జూలై 20**

అల్లూరి సీతారామరాజు జిల్లాలో గత నాలుగు రోజుల నుండి భారీ వర్షాలు కురుస్తున్నాయని కావున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గూడెం కొత్తవీధి మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు దామనపల్లి సర్పంచ్ కుందేరి రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్నాయని కావున వాగులు దాటేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. వరద ఉధృతి ఎక్కువగా ఉంటే దయచేసి కాలువలు దాటడానికి ప్రయత్నం చేయవద్దు అని విజ్ఞప్తి చేశారు. అలాగే మట్టి ఇళ్లు, రేకుల ఇల్లులలో గోడలు వర్షానికి తడిసి కూలే ప్రమాదం అధికంగా ఉందని కావున జాగ్రత్తగా ఉండాలని అన్నారు. తడిసిన విద్యుత్తు స్తంభాలను ముట్టుకోవద్దని తడి వలన విద్యుత్ స్తంభాలలో కరెంటు సప్లై అయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. వరి నారుమళ్లు వర్షానికి నీట మునిగాయని అధికారులు నష్టపరిహారం అందించేందుకు కృషి చేయాలని కోరారు.అధికారులు ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన కోరారు. అలాగే పశువుల కాపు కొరకు వెళ్లేవారు తగు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. వర్షాకాలం కాబట్టి దూర ప్రాంతాలకు నడిచి వెళ్ళవద్దు అని అన్నారు. వేడి చేసి చల్లార్చిన నీటినే త్రాగాలని సూచించారు. అనారోగ్య సమస్యల సంభవిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.

## అంతర్ల గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా కాలువలో నిర్మించాలి

### జిల్లా కలెక్టర్ వారికి వినతి





**చింతపల్లి జులై 20 పెన్ పవర్**

వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా మన్యంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి.వీధి రహదారులపై మట్టి పేరుకుపోయి కాలువలను తలపిస్తున్నాయి. దీనికంతటికీ కారణం జాతీయ రహదారి 516 ఇ నిర్మాణమే.తమ గ్రామంలో జాతీయ రహదారి నిర్మాణం పూర్తయ్యింది. అంతర్ల గ్రామస్తులు వారం క్రితం రహదారికిరువైపులా మురుగు కాలువలు (డ్రైనేజీలు) నిర్మించమని ఐ టి డి ఏ పి ఓ అధికారులకు ,జాతీయ రహదారి నిర్మాణ నిర్వాహకులను గ్రామస్తులు వేడుకున్నప్పటికీ వారు పెడచెవిని పెట్టిన కారణంగానే తమ గ్రామానికి ఈ దుస్థితి నెలకొందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మండలము,పంచాయతీ పరిధిలోని అంతర్ల గ్రామ పరిస్థితి.జాతీయ రహదారి 516 ఇ ఎత్తు 7 అడుగులు పెరిగింది. దీంతో నివాస గృహాలు,వీధి రోడ్ల ఎత్తు తగ్గింది.రహదారి నిర్మాణానికి అటువైపు, ఇటు వైపు సుమారు నాలుగు అడుగులు మట్టి రోడ్డుని వదిలేశారు.ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు జాతీయ రహదారి నిర్మాణానికి వినియోగించిన ఆ మట్టి దిగుడు ప్రదేశానికి కొట్టుకుపోతుంది. మురికి కాలువలు నిర్మించి ఉంటే ఈ పరిస్థితి నెలకొని ఉండేది కాదు.జాతీయ రహదారికి వీధి రోడ్లకు అనుసంధానం చేస్తూ మట్టి రోడ్డు నిర్మించారు.ఈ మట్టి రోడ్డు ఎత్తుగా ఉండడం కురుస్తున్న వర్షాలకు రోడ్డుపై మట్టి కొట్టుకుపోతుంది. దీంతో ద్విచక్ర వాహనదారులు బెంబేలెత్తి పోతున్నారు.గ్రామానికి అనుసంధానం చేసిన ఈ మట్టి రోడ్డు మీదే విద్యుత్ స్తంభాలు నిర్మించారు.కొట్టుకుపోతున్న మట్టికి ఈ వీధి స్తంభాలు ఎప్పుడు నేలకూలుతాయోనని గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు జికె వీధి మండలంలోని రింతాడ గ్రామం వద్ద నిర్మించిన జాతీయ రహదారి మీద కూలిన విద్యుత్ స్తంభాలే ఇందుకు నిదర్శనం.ఇప్పటికైనా జాతీయ రహదారి 516 ఇ నిర్వాహకులు,ఐటిడిఏ ఉన్నతాధికారులు స్పందించి రహదారి ప్రక్క మురుగు కాలువలు,మట్టి రహదారికి సిసి రహదారి నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## విద్యుత్ తీగను తప్పించబోయి గోతిలో దిగబడిన బస్సు

**పెను ప్రమాదం తప్పడంతో ఊపిరి పీల్చుకున్న ప్రయాణికులు**




**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై 20**

భద్రాచలం నుండి విశాఖపట్నం వెళ్తున్న ఆర్టీసీ బస్సుకు శుక్రవారం అర్ధరాత్రి పెను ప్రమాదం తప్పింది. అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి దాటిన తర్వాత ఆర్ వి నగర్ గ్రామానికి వచ్చేసరికి రోడ్డుపై విద్యుత్ వైర్లు వేలాడుతూ కనిపించడంతో బస్సు డ్రైవర్ చాకచక్యంగా బస్సును పక్కకు తిప్పారు. ఆర్టీసీ బస్సు రోడ్డు పక్కన ఉన్న గోతిలోకి దిగిపోయింది. విద్యుత్ తీగలను చూడకుండా డ్రైవర్ బస్సును పోనిస్తే పెద్ద ప్రమాదమే జరిగేదని స్థానికులు తెలిపారు. బస్సులో సుమారు 20 మంది ప్రయాణికులు ఉన్నారు. అర్ధరాత్రి ప్రమాదం తప్పిన బస్సు గోతిలో దిగిపోవడంతో ప్రయాణికులు అర్ధరాత్రి నుంచి శనివారం ఉదయం వరకు అక్కడే జాగారం చేయాల్సి వచ్చింది. ట్రాక్టర్ తో బస్సును బయటకు తీయడంతో శనివారం ఉదయం విశాఖపట్నం బయలుదేరింది.

## తుఫాను ప్రభావంతో దంచికొడుతున్న వర్షాలు

**ఏదైనా ప్రమాదాలు సంభవిస్తే విలేకరులకు సకాలంలో సమాచారం అందించండి!**

**జిల్లా మండల స్థాయి అధికారుల దృష్టికి తీసుకు వెళ్తాం! -సకాలంలో స్పందించే విధంగా మా వంతు ప్రయత్నం చేస్తాం!**

**జీకే వీధి మండల విలేకరుల సంఘం అధ్యక్షుడు ఎస్ రమణ మరియు పాత్రికేయులు**



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్ జూలై 20**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలో గత వారం రోజులుగా తుపాను ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కుడుస్తున్న భారీ వర్షాలు వలన మారుమూల ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏమైనా అనుకోని సంఘటనలు జరిగితే సకాలంలో గూడెం కొత్తవీధి విలేకరుల కు సమాచారం అందిస్తే ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వెంటనే స్పందించే ఏర్పాటు చేస్తామని గూడెం కొత్తవీధి విలేకరుల సంఘం అధ్యక్షుడు ఎస్ రమణ తోపాటు మండల పాత్రికేయులు అందరూ తెలిపారు.మండలంలోని పలు ప్రాంతాలలో వాగులు పొంగి ప్రవహిస్తున్నాయని వీటి వలన గతంలో ఎన్నో ప్రమాదాలు జరిగి గిరిజనులు మృత్యువాత పడిన సంఘటనలు ఉన్నాయని దీనిని దృష్టిలో ఉంచుకొని మారుమూల ప్రాంతాలలో నివసించే గిరిజన ప్రజలు అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దని అలాగే మీ గ్రామాలలో ఏమైనా వర్షానికి ఇల్లు కూలిన పాఠశాలలు కూలిన రహదారులు పాడైన ఏమైనా అనుకోని వ్యాధులు సీజనల్ వ్యాధులు ప్రబలిన వెంటనే సమాచారం అందించాలని ఆయన కోరారు.గూడెం కొత్త వీధి విలేకరుల సంఘం నుండి సాయం రమణ (ప్రజా ప్రతిభ),మాదిరి చంటిబాబు (పెన్ పవర్),సుర కత్తి లక్ష్మణ్ బాబు (ఈనాడు),రామ్మోహన్ (సాక్షి), దారబాబు(ఆంధ్రజ్యోతి), సమిరెడ్డి విజయ్ (వార్త),ఎస్.లక్ష్మణ్ (ఆంధ్రప్రభ), హనుమంతు (విశాలాంధ్ర), రాజ్ కుమార్ (విశాఖ టుడే), చిన్నారావు (జనస్వరం), శివ (ఇన్వెస్టిగేటింగ్), రాజు (ఉత్తర ప్రభ), బుజ్జి (జ్యోతి)పత్రిక విలేకరుల ఫోన్ నెంబర్లకు సమాచారం అందిస్తే సకాలంలో స్పందించి ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపడుతామని మానవత దృక్పథంతో గూడెం కొత్తవీధి విలేకరులు చేపడుతున్న ఈ కార్యక్రమానికి వివిధ పార్టీల నాయకులు,కార్యకర్తలు మారుమూల మరియు రహదారి ప్రాంతాలలో ఏమైనా సంఘటనలు వంటివి జరిగితే తెలియజేయాలని గూడెం కొత్తవీధి విలేకరుల సంఘం అధ్యక్షుడు ఎస్.రమణ తోపాటు మండలంలోని పాత్రికేయులు అందరూ కోరారు.

## వంతడాపల్లిలో కొట్టుకుపోయిన నాట్లు వేసిన వరి పంట పొలాలు

**ఆదుకోవాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్న రైతులు**





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్ జూలై 20**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం జర్రెల పంచాయితీలోని వంతడాపల్లి గ్రామంలో వరి నాట్లు వేసిన పొలాలు వరద ఉధృతికి కొట్టుకుపోయాయి. వంతడాపల్లి గ్రామానికి చెందిన రైతు కొంతులొంగి బొంజి బాబు తన పొలాన్ని శుక్రవారం ఉడిపించారు.రాత్రి కురిసిన భారీ వర్షానికి ఉడిచిన వరి నారు సైతం వరద ఉధృతికి కొట్టుకుపోయింది.పంట పొలాల గట్లు కొట్టుకుపోయాయి. దీంతో రైతు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరి నారు మొత్తం కొట్టుకుపోయిందని,మళ్లీ కొత్తగా నాట్లు వేయటానికి నారు లేదని, ఆవేదన వ్యక్తం చేశారు. మళ్లీ విత్తనాలు కొత్తగా తెచ్చి మళ్లీ నారువేయాలని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి వరి నారు కోల్పోయిన రైతులకు మళ్లీ విత్తనాలు మంజూరు చేయాలని రైతులు కోరారు.

## కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**జీకే వీధి ఎంపీపీ బోయిన కుమారి**



**గూడెం కొత్తవీధి, పెన్ పవర్, జులై20**

గత నాలుగు రోజులుగా మండలంలో కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గూడెం కొత్త వీధి మండల ఎంపీపీ బోయిన కుమారి ఒక ప్రకటనలో తెలిపారు.వర్షాలు కారణంగా దోమలు వ్యాప్తి చెంది మలేరియా డెంగ్యూ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని ఏమైనా అనారోగ్య సమస్యలు సంభవిస్తే వెంటనే స్థానిక ఏఎంఎం, ఆశా వర్కర్లకు సంప్రదించాలని, లేదా వెంటనే వైద్యాధికారులకు సంప్రదించి వారిచ్చే సూచనలు సలహాలు పాటించాలని, వైద్యం పొందాలని తెలిపారు. వేడి చేసి చల్లార్చిన నీటిని త్రాగాలని తెలిపారు.వర్షాలు కారణంగా మండలంలో వాగులు పొంగి ప్రవహిస్తున్నాయని సాధ్యమైనంతవరకు వాగులు దాటే సాహసం చెయ్యవద్దు అని కోరారు. అలాగే సచివాలయం అధికారులు, మండల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. విరివిగా వరి నాట్లు వేసే సమయం కాబట్టి వరి నారుమళ్ళలోకి వరద నీరు చేరకుండా రైతులు అడ్డు కట్టలు వేయాలని తెలిపారు. అలాగే తడిచిన విద్యుత్ స్తంభాలను తాకరాదు అని అన్నారు. తడిచిన విద్యుత్తు స్తంభాలకు ప్రమాదవసత్తు విద్యుత్తు ప్రవహించి ప్రమాదాలు సంభవించే అవకాశం అధికంగా ఉందని అన్నారు. చిన్న పిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.

## వర్షాకాలం అన్ని విధాల అప్రమత్తంగా ఉండాలి

**టిడిపి మండల అధ్యక్షుడు ముక్కని రమేష్**



**గూడెం కొత్తవీధి, పెన్ పవర్, జులై 20**

రాష్ట్రంలో తుఫాను హెచ్చరికలు ఉన్న కారణంగా అధిక వర్షపాతం నమోదవుతున్న తరుణంలో మన గిరిజన ప్రాంతాలలో గేడ్డలు, వాగులు పొంగి ప్రవహిస్తున్నాయిని అత్యవసర పరిస్థితులలో రాకపోకలు జరిపేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాల టిడిపి మండల అధ్యక్షులు ముక్కలి రమేష్ ప్రజలకు పిలుపునిచ్చారు. భారీ వర్షాల వల్ల పంట నష్టం, ఆస్తి నష్టం జరిగినచో సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని ఈ విషయం పట్ల అధికారులు రైతులకు అండగా నిలబడాలని కోరారు.వర్షాకాలంలో దోమల ప్రభావం గ్రామాలలో ఎక్కువగా ఉంటుందని దోమల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.దోమ కాటు వల్ల వచ్చే డెంగ్యూ, మలేరియా వంటి పలు వ్యాధులకు చికిత్స అందించడంలో ఎటువంటి ఆలస్యం చేయకుండా ఆశ, కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ మండల వైద్యాధికారులు తగు సలహాలు సూచనలు ఇస్తూ తగిన మందులు పంపిణీ చేయాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేయాలని అన్నారు..వర్షకాలం కారణంగా ప్రజలందరూ వేడి నీటిని మాత్రమే తాగాలని సలహా ఇచ్చారు.

## ప్రభుత్వం మమ్మల్ని అధుకోవాలి

**అరకువేలి, పెన్ పవర్, జులై 20**

గిరిజన ప్రాంతంలో మూడు రోజుల నుంచి భారిగా కురుస్తున్నా వర్షల కరణంగా అరకువేలి మండలము శిరగం పంచాయితీ దిబ్బ వలస గ్రామం మర్రి . సాలు అనే గిరిజనుడి మట్టి ఇల్లు గోడ కూలడం వల్ల ఇల్లు పూర్తిగా ధ్వంసం అయింది.ఇంట్లో ఆ సమయనికి ఎవరు లేనందున్న పేను ప్రమాదం తప్పింది, వారికి ఎటువంటి గాయాలు అవనప్పటికి ఇళ్లు పూర్తి ధ్వంసం అయిందాని భాధ వ్యక్తము చేస్తున్నరు కొత్త ప్రభుత్వం , అధికారులు నష్టాన్ని గుర్తించి మాకు నష్టపరియం చెల్లించి మా కూటుంభాని ఆదుకుంటారని ఆవేధన వ్యక్తం చేసారు.



# ఎ.న్టీ.ఆర్ హుదూద్ ఇళ్ల వద్ద నిరసన

**-భూములు కోల్పోయి తీవ్రంగా నష్టపోయిన రైతులు**

**-కొమ్మది, బక్కన్నపాలెం, రేవళ్ళపాలెం రైతులు ఆందోళన**



**విశాఖ సిటీ పెన్ పవర్ జూలై 20**

భూములు కోల్పోయి తీవ్రంగా నష్టపోయిన రైతులకు ఇస్తామన్నా ఇల్లు కూడా ఇవ్వకుండా అన్యా యం చేస్తారా అని కొమ్మది, బక్కన్నపాలెం, రేవళ్ళ పాలెం రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం వారి భూముల్లో నిర్మించిన ఎ.న్టీ.ఆర్ హుదూద్ ఇళ్ల వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం రైతులకు అధికారులు, ప్రజాప్రతి నిధులు ఇచ్చిన మాట నిలబెట్టుకోలే దని, ఇది చాలా అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. తమ పట్ల ఏపీ హౌసింగ్ కార్పొరేషన్, రెవెన్యూ వాళ్లు నిర్లక్ష్య చర్యలకు నిరసనగా ఇళ్లకు తాళాలు వేసారు.ఈ సందర్భంగా పెద్దలు బి పోతూ రాజు,ఎస్ పైడిరాజు మాట్లాడుతూ అమాయకులు, పేదలు అయినా రైతులను దగా చేశారని అన్నారు. మా భూముల్లో నిర్మించి న ఇల్లు మాకు ఇస్తామని హామీ ఇచ్చారని అన్నారు. కానీ ఇంతవరకు ఇల్లు అప్పగించలే దని అన్నారు. సిపిఎం నాయకులు డి అప్పల రాజు మాట్లాడుతూ భూములు కోల్పోయి తీవ్రంగా నష్టపోయిన రైతులకు ఇల్లు ఇచ్చేవ రకు ఆగృహ సముదాయంలో ఎవరికి కేటాయిం చబోమని, రైతులకు ఇచ్చాకే కేటాయిస్తామని, ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్, కలెక్టర్ హామీ ఇచ్చారని, రైతులు ఆందోళన చెందవద్దని అన్నారని తెలియజేశారు. హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ మాకు ఇల్లు ఇవ్వకుండా వేరే ప్రాంతాల్లో వారికి కేటాయించారని ఇది అన్యా యమని అన్నారు.ఇప్పటికైనా రైతులకు ఇస్తా మన్నా ఇల్లు ముందు ఇచ్చీ గృహ సముదాయా న్ని అధికారికంగా ప్రారంభించాలని కోరారు. రైతులకు న్యాయం జరిగే వరకూ ఈ పోరాటం ఆగదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కె.వి.పి.ఎస్ నాయకులు ఎస్ పైడితల్లి, కె నాగరాజు, ఎస్ అక్కయ్యమ్మ, ఎస్ అప్పారావు, కనకరాజు, వెంకట అప్పారావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## క్షయ నిర్ధారణ పరీక్షలు నిర్వహించండి

### జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్



స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్త వీధి,పెన్ పవర్,జూలై 20

దగ్గుతో బాధపడే వారిని గుర్తించి క్షయ నిర్ధారణ పరీక్షలు చేయాలని జిల్లా కలెక్టర్ ఏ. ఎస్.దినేష్ కుమార్ ఆదేశించారు.క్షయ నివారణ పరీక్షలు పక్కాగా నిర్వహించాలని స్పష్టం చేశారు.క్షయ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో విధులు నిర్వర్తించాలని స్పష్టం చేశారు. శనివారం వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య సిబ్బంది విస్తృతంగా గ్రామాల్లో పర్యటించాలని సూచించారు. అనారోగ్యంతో ఎవరైనా బాధపడితే వారికి అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు.ల్యాబ్ టెక్నీషియన్లు క్షయ నిర్ధారణ పరీక్షలను తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో క్షయ నిర్ధారణ పరీక్షలు చేయాలని స్పష్టం చేశారు. క్షయ నిర్ధారణ జరిగితే తక్షణమే వైద్య సహాయం అందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిఎంహెచ్ఓ డా. జమాల్ బాషా, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ హేమలత, సర్వజన ఆసుపత్రి పర్యవేక్షకులు డా.విశ్వామిత్ర, పిహెచ్ సిల వైద్య ధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రెండు కాళ్లు బోదకాళ్లు- పింఛన్ మంజూరు చేయాలని వేడుకోలు



గూడెం కొత్తవీధి, పెన్ పవర్, జూలై 20

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలంలోని టంగుళ్ల గొంది గ్రామానికి చెందిన సిందేరి కొత్తే(65)తన రెండు కాళ్లకు బోదకాలు రావడంతో నడవడానికి తీవ్ర ఇబ్బందులకు గురి అవుతుంది. గత వైసిపి ప్రభుత్వ హయాంలో పింఛన్ మంజూరు చేయాలని సచివాలయం సిబ్బందికి, వాలంటీర్లకు పలుమార్లు విజ్ఞాపనలు చేసినప్పటికీ ప్రయోజనం లేకపోయిందని ఆమె వాపోయింది.వృద్ధాప్యంతో ఉన్న నాకు వికలాంగ పెన్షన్ కాకపోయినా కనీసం వృద్ధాప్య పింఛన్ అయినా మంజూరు చేయాలని వేడుకున్నామని అధికారులు పింఛన్ మంజూరు చేయటంలో నిర్లక్ష్యం వహించారని వాపోయారు. నూతన ప్రభుత్వంలోనైనా తనకు వృద్ధాప్య పింఛన్ మంజూరు చేయాలని ఆమె దీనంగా వేడుకుంటున్నారు.

## సామాజిక తనిఖీ సమర్ధవంతంగా నిర్వహించండి..

### ఎంపీడీవో:ఎస్ అప్పారావు



కురుపాం, పెన్ పవర్ జూలై 20

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు తో 2023ఒ24ఆర్ధిక సంవత్సరం లో చేపట్టిన అభివృద్ధి పనులు పై 17వ సామాజిక తనిఖీ మండలం లోని 23పంచాయితీలలో సమర్ధవంతంగా నిర్వహించాలని ఎంపీడీవో ఎస్ అప్పారావు కోరారు.శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ ఎంపిడిఓ పి.బావాజీ ఆధ్వర్యంలో సామాజిక తనిఖీ బృంధం, ఉపాధి హామీ సిబ్బంది, అధికారులు, ప్రజాప్రతినిధులు తోసమన్వయసమావేశంనిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ 1-4-2023నుంచి 31-3-24వరకూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, ఐటిడిఎ, పంచాయతీ రాజ్ శాఖ ద్వారా ఉపాధి హామీ పథకం వేతనదారులు కు పనులు కల్పించినందుకు16కోట్ల 96లక్షల,59,739రూపాయలు, మెటీరియల్ వర్క్స్ నిమిత్తం 19కోట్ల,95లక్షల,20,659రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని దానికి సంబంధించిన సామాజిక తనిఖీ కోసం పంచాయతీ పరిధిలోనికి వచ్చే తనిఖీ బృందాలకు సమాచారం అందించేందుకు సహాకరించాలని కోరారు .ఎపిడి సురేష్ నాయుడు, ఎస్ ఆర్పీ లు దాసు, మాధవరావు, పంచాయతీ రాజ్ శాఖ ఏఈ నాగేశ్వరరావు, గిరిజన సంక్షేమ శాఖ రవికుమార్, ఈసీ మూర్తి , ఉపాధి హామీ సిబ్బంది, పాల్గొన్నారు.

## "రేవళ్లు" లో తుఫాన్ వర్షానికి కూలిన పెంకుటిల్లు



కొయ్యూరు,పెన్ పవర్ జూలై 20

రెండు రోజులుగా ఎడతెరుపులేకుండా కురిసిన తుఫాన్ వర్షాలకు రేవళ్లు లో ఒక పెంకుటిల్లు నెలమట్టం అయ్యింది.ఈ మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.కొయ్యూరు మండలం రేవళ్లు లో జన్ని వరహాలమ్మ కు చెందిన పెంకుటిల్లు రెండు రోజుల వర్షానికి కూలిపోయినట్టు తహసీల్దార్ రాజేశ్వరరావు తెలిపారు. విఆర్ ఓ కూలిన ఇంటిని తనిఖీ చేసి వివరాలను నమోదు చేసినట్టు ఆయన తెలిపారు.ఇంటి నష్టాన్ని అంచనా వేసి కలెక్టర్ కు నివేదించునున్నట్టు తహసీల్దార్ తెలిపారు.

## వరదలను ఎదుర్కొటానికి సంసిద్ధంగా ఉండండి -జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూలై 20



రుతు పవనాల ప్రభావంతో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయని, దానికి తోడు నదీ పరివాహక ప్రాంతాలలో ఎగువ నుండి నీరు వస్తున్నందున చింతూరు డివిజన్ పరిధిలో వరదలు వచ్చే అవకాసం ఉందని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ హెచ్చరించారు.వరద ప్రభావిత ప్రాంతాలలో అధికారులు అప్రమత్తంగా ఉండి తగిన సహాయ పునరావాస చర్యలు చేపట్టాలని ఆదేశించారు. శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి ఐటిడిఎల ప్రాజెక్ట్ అధికారులు,వరద ప్రభావిత మండలాల తహసిల్దార్లు, సంబంధిత జిల్లా అధికారులతో నిర్వహించిన టెలి కాన్ఫరెన్స్ లో కలెక్టర్ మాట్లాడుతూ,అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని,మొదటి హెచ్చరిక రాగానే ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించటానికి బృందాలు రంగంలోకి దిగాలని, వారందరికీ అవగాహన కల్పించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. అవసరమైన జనరేటర్లు, కిరోసిన్,డీజిల్ సిద్ధం చేసుకోవాలన్నారు.ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేవిదంగా బోట్లను, ట్రాక్టర్లను సిధం చేసుకోవాలన్నారు.గర్భిణీలను బాలింతలను ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలి0చాలని రేషన్ సరుకులు ముందుగానే సరఫరా చేయాలని ఆదేశించారు. వసతి గృహాలలో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలని, వంటలకు అవసరమైన అన్ని సరుకులు సిద్ధం చేసుకోవాలన్నారు.చౌక ధరల దుకాణాలు కొన్ని ప్రాంతాలలో మునిగిపోయే అవకాశమున్నందున అటువంటి వాటిని గుర్తించి సరుకులు సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. అదేవిధ0గా అంగన్వాడీ కేంద్రాలలో ఉన్న సరుకులను సురక్షిత ప్రాంతలలకు తరలించి సరఫరా చేయాలని ఆదేశించారు. కల్లేరు, సోకులేరు, అత్తాకోడళ్ళు మొదలగు వాగులు పొంగి పొరలే అవకాశం ఉన్నందున వాటికి ప్రత్యామ్నాయ రహదారులు సిద్ధం చేసుకోవాలన్నారు.తాగునీటి సమస్యలు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని చెప్పారు. విద్యుత్తు సమస్యలు తలెత్తితే ముందుగా జనరేటర్లను బోట్లు, గజ ఈతగాళ్లను టార్పాలిన్లు, జనరేటర్లను సమకూర్చాలని సూచించారు.ఇప్పటికే ఆమోదించిన 16 బోర్లను వెంటనే వినియోగంలోకి తీసుకు రావాలని, మంచి నీటి ప్యాకెట్లను సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు.పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చూడాలని ఎస్పి ని ఆదేశించారు.సెల్ టవర్ల సిగ్నల్స్ సరిగా వచ్చేలా చూడాలని జియో,ఎయిర్టెల్, బిఎస్ఎన్ఎల్ ప్రతినిధులకు సూచిచారు.అదేవిధంగా ఎపి ఫైబర్ నుండి వైఫై అందుబాటులోకి తీసుకు రావాలని ఆదేశించారు.గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ప్రణాళిక యుతంగా విధులు నిర్వర్తించి ఏటువంటి, ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో భారీ వర్షాల నేపధ్యంలో వర్షాలు తగ్గుముఖం పట్టేవరకు ఐదు ఘాట్ రోడ్లలో శనివారం నుండి భారీ వాహనాలు, బస్సులు, ప్రైవేటు జీపులు రవాణాను సాయంత్రం 07.00 నుండి ఉదయం 06.00 గంటల వరకు నిషేదిస్తూ జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ నిషేద ఉత్తర్వులు జారీ చేసారు. అందులో భాగంగా వడ్డాది – పాడేరు ఘాట్ రోడ్, పాడేరు– చింతపల్లి కొక్కరాపల్లి ఘాట్ రోడ్, డౌనూరు – లంబసింగి ఘాట్ రోడ్, రంపచోడవరం – చింతూరు – మారేడుమిల్లి ఘాట్ రోడ్, ఎస్.కోట – అరకు అనంతగిరి రోడ్ మొదలగు ఐదు ఘాట్ రోడ్లలో ఈ నిషేద ఉత్తర్వులు పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

## వ్యాధులపై అవగాహన సదస్సు డి.యల్.పి.ఓ.కుమార్





చింతపల్లి జూలై 20 పెన్ పవర్

వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా ఆరోగ్య పరిరక్షణపై, వ్యక్తిగత పరిశుభ్రతపై గ్రామ స్థాయి సిబ్బంది గ్రామస్తులకు అవగాహన కల్పించాలని పాడేరు డివిజనల్ పంచాయతీ అధికారి పిఎస్ కుమార్ అన్నారు.జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు శనివారం మండల పరిధిలోని చౌడుపల్లి 2 సచివాలయం నందు సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సు నిర్వించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కలుషిత నీటి వలన, దోమల వలన కలిగే డయేరియా, మలేరియా,టైఫాయిడ్,డెంగ్యూ వంటి తదితర వ్యాధులను అరికట్టడానికి పంచాయతీ రాజ్,వైద్య ఆరోగ్య శాఖ, మలేరియా సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆయన ఆదేశించారు. మలేరియా సిబ్బంది చేపడుతున్న స్ప్రేయింగ్ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాలు చురుకుగా పాల్గొని,ప్రతీ ఇంటిలో పిచికారీ విధిగా చేయించాలని, దోమ తెరలను వినియోగించే విధంగా చూడాలని సూచించారు.గ్రామములోని కాలువలలో పూడిక తీయించి, క్రిమిసంహారక మందులను పిచికారీ చేయాలని,నీరు నిల్వ వున్న ప్రదేశాలను గుర్తించి వాటిలో ఆయిల్ బాల్స్ లేదా గంబూషియా చేపలను గానీ వేసి దోమల వ్యాప్తిని లార్వా స్థాయిలో అరికట్టాలని సూచించారు. ప్రతీ గ్రామంలోనూ ఫాగింగ్ చేయించడంతో పాటు, త్రాగునీటి వనరుల క్లీనింగ్ మరియు క్లోరినేషన్ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన కోరారు.ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఎఎన్ఎమ్,ఆశా కార్యకర్తలకు ఆయన పలు సూచనలు జారీచేశారు. అనంతరం ఎంపిడిఓ వీరబాబు మాట్లాడుతూ ప్రతీ శుక్రవారం డ్రై డే కార్యక్రమం అన్ని గ్రామాలలో నిర్వహించాలని,పైప్ లైన్ లేకేజీలు అరికట్టాలని,కాచి చల్లార్చిన నీటిని వినియోగించాలని సూచించారు. అనంతరం వాముగెడ్డ గ్రామాన్ని సందర్శించి,పారిశుధ్య నిర్వహణ తనిఖీ చేసారు.నీటి నిల్వ వున్న ప్రదేశాలను గుర్తించి వాటిలో ఆయిల్ బాల్స్ ను జారవిడిచే కార్యక్రమం పరిశీలించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లలిత,ఈ.ఓ ఆర్డి శ్రీనివాస్,పంచాయతీ కార్యదర్శులు పూర్ణచంద్ర రావు,కోరుప్రోలు శ్రీనివాసరావు ,ఆరోగ్య శాఖ విస్తరణాధికారి బాలయ్య మరియు ల్యాబ్ టెక్నీషియన్లు,గ్రామైఖ్య సంఘాలు ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## విధుల నిర్వహణలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదు

### సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఎల్ పిఓ విధులకు గైరాజరైన సెక్రటరీ వెటర్నరీ అసిస్టెంట్ల కు సోకాజ్ నోటిస్ జారీ



కొయ్యూరు,పెన్ పవర్ జులై 20

విధులకు డుమ్మా కొట్టే ఏంతటి వారైనా సహించేది లేదని పాడేరు డివిజనల్ పంచాయతీ అధికారి పి. ఎస్ కుమార్ అన్నారు.విధులకు గైరాహాజరైన సచివాలయ సెక్రటరీ, వేటనరీ అసిస్టెంట్ల ను డిఎల్పి ఓ పి ఎస్ కుమార్ షాకాజ్ నోటీసులు జారీ చేస్తూ విధుల పట్ల నిర్లక్ష్యంతో ఉన్న సెక్రటరీ రెష్మ, మరియు వేటనరీ అసిస్టెంట్ ధైవ రత్మంలకు జీతభత్యాలు నిలిపివేయాలని ఎంపీడీఓ సీతయ్య కు డిఎల్పిఓ ఆదేశించారు. కొయ్యూరు మండలం డౌనూరు పంచాయతీ సచివాలయాన్ని పాడేరు డివిజనల్ పంచాయతీ అధికారి పి ఎస్ కుమార్ శనివారం అకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు తనిఖీ చేసిన ఆయన విధులకు రాని సెక్రటరీ, వేటనరీ అసిస్టెంట్ లేని పరిస్థితి పై గైరహాజరైనట్టు గుర్తించారు. దింతో వారిపై తగు చర్యకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం సిబ్బందితో సమీక్షా నిర్వహించి సీజనల్ వ్యాధుల నియంత్రణ, తాగునీటి వనరుల సక్రమ నిర్వహణ పై సమీక్షించారు. గ్రామ సచివాలయ స్థాయిలో మీ కోసం కార్యక్రమం నిర్వహణ, రికార్డుల నిర్వహణ కార్యాలయం లో చేపట్టే పలు పనులపై తగు సూచనలు జారీ చేశారు. రహదారి సౌకర్యం సరిగ్గాలేని పొర్లుబంద, ముళ్లమెట్ట, తదితర గ్రామాలలో గర్భిణీ స్త్రీలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, సకాలంలో వారిని బర్త్ వేయింటింగ్ హల్స్ కు తరలించాలని ఏఎన్ఎం కు ఆదేశించారు. పంచాయతీ పరిధిలో శివారు గ్రామాలలో తరచుగా పర్యటించాలని, గ్రామస్తుల సమస్యలకు క్షత్రస్థాయిలో వారికీ సకాలంలో పరిష్కారం చూపాలని డిఎల్పిఓ పి ఎస్ కుమార్ ఆదేశించారు.

## ముంపు ప్రాంతలైన లోతట్టు గ్రామాలను పరిశీలించిన ఎంపీడీవో జీ.రాంబాబు...



నాతవరం పెన్ పవర్ (జులై 20)



తుఫాను సమయాల్లో వర్షాలు అధికంగా కురిసినప్పుడు మండలం లో గల లోతట్టు గ్రామమైన వై.బి.అగ్రహారం భారీ ముంపునకు గురవుతున్న కారణంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి జే.రాంబాబు, పంచాయతీ కార్యదర్శి హుస్సేన్ లోతట్టు గ్రామమైన అగ్రహారం గ్రామాన్ని, కాకినాడ జిల్లా సరిహద్దు అయిన ఉప్పరి గూడెం వద్ద తుని నర్సీపట్నం ప్రధాన రహదారి లో ఉన్న వంతెనను పరిశీలించడం జరిగింది.ప్రస్తుతం వర్షాకాల దృశ్య పెద్ద ప్రమాదం ఉండకపోవచ్చునని ఇంకా వర్షాలు అధికంగా కురిస్తే తుని నర్సీపట్నం రహదారిలో రవాణా సౌకర్యం ఈ వంతెన వద్ద కొంచెం కష్టంగా ఉండవచ్చని తెలియజేశారు.ఇక్కడి సమస్యపై తనకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని పంచాయతీ కార్యదర్శి షేక్ హుస్సేన్ ఆదేశించారు.ముందుగా మన్యపురుట్ల గ్రామంలో పర్యటించి మంచినీటి ట్యాంక్ని పరిశీలించారు.మన్యపురుట్ల గ్రామంలో మంచినీరు పైప్ లైన్ లో బురద వస్తుందని గ్రామస్తులు పిర్యాదు చేయగా రెండు రోజుల్లో సరి చేస్తామని హామీ ఇచ్చారు.అలాగే గన్నవరం,శృంగవరం గ్రామాల్లో వాటర్ ట్యాంకులు,పారిశుధ్య పనులను పరిశీలించారు.శృంగవరం గ్రామంలో వర్షాలు కారణంగా కూలిన మాకిరెడ్డి లక్ష్మి పెంకుటిల్లును పరిశీలించి పై అధికారులకు తెలుపుతామని ఆయన అన్నారు.వాతావరణం మార్పు దృశ్య గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపరచాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు.ప్రతి గ్రామంలో నీరు నిలవ లేకుండా చేసి డ్రైనేజీలు క్లీన్ చేయించి బ్లీచింగ్ జల్లించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హుస్సేన్,కవిత సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్ద తమింగులలో నినిగురు కుటుంబాన్ని పరామర్శ

### -ధ్వంసమైన ఇళ్లకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి

### -వైసిపి మండల అధ్యక్షుడు పాంగి పద్మారావు

ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 20



ముంచంగిపుట్టు మండలంలో గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకుతోడు శనివారం రాత్రి గాలి బీభత్సం సృష్టించింది. గాలి బీభత్సానికి జర్జుల పంచాయతీ, పెద్ద తమింగుల గ్రామానికి చెందిన గజ్జంగి నినిగురు ఇంటి పైకప్పు రేకులు గాలికి ఎగిరి పూర్తిగా ధ్వంసం అయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు పద్మారావు గ్రామంలో చేరుకొని ఇల్లును పరిశీలించి, కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబానికి ఎప్పుడు పార్టీ అండగా ఉంటుందని, ధైర్యంగా ఉండాలని కుటుంబాన్ని భరోష ఇచ్చారు. రేకులు ధ్వంసం అయ్యి, సామాన్లు తడిచిపోయి తీవ్ర నష్టంలో ఉన్న కుటుంబాన్ని సంబంధిత అధికారులు, ప్రభుత్వం స్పందించి తక్షణమే నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో త్రినాధ్, ముకుంద్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## దేవాదాయ ధర్మాదాయ శాఖలో కలిసిన రేడియోబావి ఆంజనేయస్వామి గుడి



గిద్దలూరు పెన్ పవర్ జులై 20

గిద్దలూరు పట్టణంలోనీ రేడియో భావి సెంటర్లో ని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం ను జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉత్తర్వుల మేరకు సింగిల్ ట్రస్ట్ గా కొనసాగుతున్న పాలుగుళ్ల అనసూయమ్మ నుండి గిద్దలూరు గ్రూప్ దేవస్థానముల కార్యనిర్వహణాధికారి చిక్కుడు శ్రీనివాసులు అస్యూమ్ చేసి స్వాధీనం చేసుకున్నారు రెవెన్యూ అధికారులు, పోలీసు సిబ్బంది, దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిశీలకులు, ఇతర కార్యనిర్వహణ అధికారులు ఆలయ అర్చక స్వామి సమక్షంలో ఆలయంలో గల విలువైన వస్తువులకు పంచనామా నిర్వహిం చారు. ఇప్పటి నుంచి ఆలయ పరిపాలన విధులు కార్యనిర్వహణాధికారి పరిధిలో ఉంటాయని ఆలయఅభివృధికి ప్రతిఒక్కరూ తోడ్పడాలని దేవాదాయశాఖ కోరింది ఈతతంగం గత 2022 నుంచి జరుగుతుంది కానీ సింగిల్ ట్రస్టీ స్పందించక పోవటం తో ట్రస్టీకి దేవాదాయశాఖ నోటీసు జారీ చేసి చివరికి ఆలయాన్ని స్వాధీనం చేసుకున్నారు.

# అల్లూరి జిల్లాలో గ్రేడ్ -5 పంచాయతీ సెక్రటరీలకు చెక్ పవర్ కల్పించండి

## వెలగలపాలెం సర్పంచ్ రత్నకుమారి ప్రభుత్వానికి విజ్ఞప్తి

**కొయ్యూరు,పెన్ పవర్ జులై 20**

అల్లూరి జిల్లా పాడేరు డివిజన్ లో పనిచేస్తున్న గ్రేడ్ -5 పంచాయతీ కార్యదర్శులకు చెక్ పవర్ కల్పించి స్థానిక పంచాయతీల్లో సాధారణ పనులు, సమస్యల పరిష్కారం అయ్యేటట్టు ప్రభుత్వం,జిల్లా కలెక్టర్ల ను వెలగలపాలెం సర్పంచ్ ఇడవాడ రత్నకుమారి విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ జిల్లా లో గత ప్రభుత్వం ప్రతి పంచాయతీకి గ్రేడ్ -5 పంచాయతీ కార్యదర్శులను నియమించినప్పటి వారికీ డిడి ఓ అధికారాలు కల్పించక పోవటంతో వారు పూర్తి స్థాయిలో తమ విధులు నిర్వహించకలేకపో తున్నట్టు ఆమె తెలిపారు. దింతో పంచాయతీల్లో తక్షణమే ( ఎమర్జెన్సీ గా ) చేయాల్సిన పనులను ఎటువంటి అధికారాలు లేక ముందుకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడినట్టు పేర్కొన్నారు. క్లస్టర్ విధానంలో 3లేక 4 పంచాయతీలకు ఒక డిడిఓ అధికారాలు కల కార్యదర్శి ఉన్నట్టయితే వారు అన్ని పంచాయతీల సమస్య తెలుసుకొని ఎప్పటికప్పుడే పరిష్కారించటంలో విఫలమవుతున్నట్టు తెలిపారు. అదే గ్రేడ్ 5 పంచాయతీ కార్యదర్శి కి అధికారాలు ఉంటే సకాలంలో సమస్య పరిష్కారం అయ్యేందుకు అవకాశం ఉంటుందని స్థానికంగా తలెత్తే



సాధారణ పనులను త్వరగా పరిష్కారం అవుతాయని ఆమె అన్నారు. గత ప్రభుత్వం లో ఇదే సమస్య పై జిల్లా స్థాయి అధికారులకు తెలిపినా ప్రయోజనం లేదని తెలిపారు. రాష్ట్రంలో అన్ని జిల్లాలలో గ్రేడ్ 5 కార్యదర్శులకు డిడిఓ అధికారాలు కల్పించి నప్పటికీ అల్లూరి జిల్లా పాడేరు డివిజన్ లో నేటికీ ఆ జిఓ అమలు చేయలేదని దీనిపై జిల్లా కలెక్టర్, పి ఓ సంభంధిత ఉన్నతాధికారులు ఏజెన్సీ లో స్థానిక పంచాయతీ ల్లో దీనికి తగిన చర్యలు తీసుకుని వెసులుబాటు కల్పించాలని వెలగలపాలెం సర్పంచ్ తో పాటు, పలువురు సర్పంచ్ లు విజ్ఞప్తి చేస్తున్నారు. స్థానిక పంచాయతీ ల్లో శానిటేషన్, తాగునీటి సౌకర్యం, ఇతర అత్యవసర పనులు ముమ్మరంగా చేస్తున్నప్పటికి, వీటిపై ఎక్కడో ఉన్న డిడిఓ స్థాయి కార్యదర్శులకు తెలియజేసి గ్రామాల్లో పనులు చేయించటం పట్ల ఆలస్యం తో పాటు, సకాలంలో నిర్వహించాలేని పరిస్థితి ఉందని నడింపాలెం, శరభన్నపాలెం, బట్టపణుకుల, కినపర్తి అంతాడ తదితర సర్పంచ్ లు ఇబ్బంది గా ఉన్నట్టు తెలియజేస్తున్నారు. ప్రభుత్వం ఏజెన్సీ పంచాయతీ లపట్ల తగిన సమస్య పై స్పందించి కార్యదర్శులకు డిడి ఓ అధికారులు కల్పించాలని ఆయా గ్రామ సర్పంచ్ లు కోరుతున్నారు.

# మొక్కలు నాటండి పర్యావరణాన్ని కాపాడండి

## డిప్యూటీ తహసీల్దార్ సుబ్బారావు



**గిద్దలూరు పెన్ పవర్ జులై 20**

గిద్దలూరు పట్టణమునందు ఉత్తరప్రదేశ్లోని ఫతేపూర్ జిల్లా కరోలి గ్రామం నుండి పాదయాత్రగా బయలుదేరి కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు పాదయాత్రలో బాగంగా గిద్దలూరు కు శివకరణ్ చేరుకున్నారు ఈ సందర్భంగా భారతదేశ కోసం అమరులైన వారికి నివాళులర్పిస్తూ చెట్టు నాటారు. మన దేశంకోసం ప్రాణాలర్పించిన వారికి మాటలతో కాకుండా చెట్లు నాటి ప్రకృతిని కాపాడుతూ వారి ఆత్మ శాంతి చేకూరే విధంగా చెట్లునాటాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న గిద్దలూరు మండల డిప్యూటీ తహసీల్దార్ సుబ్బారావు మాట్లాడుతూ చెట్లు నాటి పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ముందుగా శాలువా శివ కరణ్ స్వామి ని ఘనంగా సత్కరించారు. 15 వేల కిలోమీటర్లు పైగా చెప్పులు లేకుండా జాతీయ జెండా పట్టుకుని దేశం సుభిక్షంగా ఉండాలని పాదయాత్ర చేస్తున్న శివ కరణ్ కి బిజెపి సభ్యులు ఆర్ట్ ఆఫ్ లివింగ్ సభ్యులు ఆర్థిక సహాయ సహకారాలు అందించి ఆయనను ముందుకు సాగనంపారు ఈ కార్యక్రమంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి గిద్దలూరు మండల బిజెపి అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్,జిల్లా ఉపాధ్యక్షులు భవణాసి ఆంజనేయులు, గిద్దలూరు రూరల్ బి జె పి అధ్యక్షులు కాకర్ల తిరుపాల్ రెడ్డి తాలూకా బిజెపి కోకన్వీనర్ గుమ్మా రాముడు నాగేశ్వరావు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల సీజ్ చేసిన డిప్యూటీ డిఈవో



**గిద్దలూరు పెన్ పవర్ జులై 20**

గిద్దలూరు నగర పంచాయతీలోని విశ్వభారతి పాఠశాల యాజమాన్యంఎలాంటి అనుమతులు లేకుండా ఒక ఇంట్లో ఎల్ కేజీ, యూకేజీ ప్రీ ప్రైమరీ పాఠశాలను నిర్వహిస్తుండగా సమాచారం అందుకున్న డిప్యూటీ డీఈఓ చంద్రమౌళిశ్వరావు ఆయా గదులను శని వారం నాడు సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు,రాచర్ల ఎంఈవోలు కావడి వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావులు పాల్గొన్నారు.

# ప్రకాశం జిల్లా సమస్యలపై ముఖ్యమంత్రిని కలసిన మాగుంట..

**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, జులై,20**

ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి శనివారం విజయవాడలో రాష్ట్ర పార్లమెంటు సభ్యులతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జరిపిన సమావేశం సందర్భంగా ప్రకాశం జిల్లాలోని కొన్ని ముఖ్య సమస్యలను తెలియజేసి వాటిని త్వరితగతిన పరిష్కరించవలసినదిగా కోరారు.జాతీయ ఉపాది హామీ పథక నిధులతో ఎంపీ, పంచాయితీ, శాసనసభ్యుల మొదలగు నిధులతో కలిపి పనులు చేపట్టుటకు మరిన్ని జాతీయ ఉపాది హామీ నిధులు రాబట్టడం, ప్రకాశం జిల్లాలో రోడ్ల నిర్మాణానికి సెంట్రల్ రోడ్డు నిధులు రాబట్టడం, రాష్ట్ర ఆర్ అండ్ బి రోడ్లును నేషనల్ హైవే రోడ్లుగా మార్చడం , సింగరాయకొండ వద్ద యమర్జన్సీ విమాన లాండింగ్ పనులు పూర్తికి నిధులు కోరారు.ఒంగోలు పార్లమెంటు పరిధిలో రాచర్ల, దర్శి మరియు కొండపి లో మూడు కేంద్రీయ విద్యాలయాలు %--% కంభంలో నవోదయ విద్యాలయాన్ని మంజూరు కోరడం, ప్రకాశం తదితర జిల్లాలకు 13 మెడికల్ కాలేజీలు మంజూరు కోరడం,గిద్దలూరులో సైనిక్ స్కూలు మంజూరు కోరడం,ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం క్రింద రోడ్లు-వంతెనల నిర్మాణానికి నిధులు, దొనకొండలో వి.యల్.ఆఫ్. నావల్ స్టేషన్, ఆర్మీ లాబ్ మరియు ఏవిఏషణ్ అకాడమీ మరియు ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటు, ప్రకాశం జిల్లాలో పేపర్ మిల్లు ఏర్పాటు,నడికుడి-శ్రీకాళహస్తి రైల్వే లైను సత్వర పూర్తికి నిధులు మరియు ప్రకాశం జిల్లాలో మంజూరైన 4 రైల్ ఓవర్ మరియు ఒక రైల్ అండర్ వంతెనల సత్వర పూర్తికి చర్యలు తీసుకోవాలని కోరారు.వీటితోపాటు వెలిగొండ ప్రాజెక్టు త్వరగా పూర్తికి, మార్కాపురం క్రొత్త జిల్లా ఏర్పాటు, కనిగిరిలో ట్రిపుల్ ఐటీ కాలేజి మంజూరుకు, పెదచెర్లోపల్లి మండలంలో తయారీ జోన్ ఏర్పాటుకు 18,859 కోట్లు మంజూరు, ఒంగోలు పట్టణానికి అండర్ గ్రౌండ్ వాటర్ సిస్టం, శిల్పారామం మరియు పెద్ద స్టేడియం మంజూరు,ప్రకాశం జిల్లాలో జంతు ప్రదర్శనశాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు.దీనికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి తప్పక కృషిచేసి ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.

# పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా చేపట్టాలి

## సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ

**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల జులై 20:**

గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు జిల్లా వ్యాప్తంగా పారిశుధ్యం అధ్వానంగా తయారైందని జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని జిల్లా వ్యాప్తంగా పారిశుద్ధ్య పనుల నిర్వహణ ముమ్మరంగా చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ తెలిపారు. సిపిఐ జిల్లా కార్యాలయంలో శనివారం సింగరకొండ మీడియాతో మాట్లాడుతూ వర్షాలు దాటికి జిల్లాలోని పట్టణాలతో పాటు గ్రామాల్లో వర్షం నీరు ఎక్కడికక్కడే నిలిచిపోయాయన్నారు. దీంతో నిలిచిన వర్షపు నీరు మురుగునీరుగా మారి దోమలు వృద్ధి చెందుతున్నాయన్నారు. జిల్లాలో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా లేకపోవడం వలన చెత్తాచెదారం కుళ్ళి దుర్వాసన వస్తున్నాయన్నారు. కొన్ని గ్రామాల్లో ఇప్పటికే ప్రజలు జ్వరాలతో పలు రోగాలతో అల్లాడుతున్నారని తెలిపారు. వర్షం ముసురు దాటికి దోమలు విపరీతంగా పెరిగిపోయాయని సాయంత్రమైతే ప్రజలపై దండయాత్ర చేస్తున్నాయన్నారు. దోమల కాటుకు ప్రజలు డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా జ్వరాల



బారినపడుతున్నారని చెప్పారు. దోమల నివారణకు అధికారులు చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు చేశారు. జిల్లాలో బ్లీచింగ్ చల్లించటం అంతంత మాత్రంగానే ఉందని తెలిపారు. దోమల నివారణకు ఫాగింగ్ ఆయిల్ బాల్స్ వంటివి చేపట్టకపోవడం వలన దోమలు ఉధృతి అధికంగా ఉందన్నారు. అధికారులు సక్రమమైన ప్రణాళిక లేకపోవడం వలన ప్రజలకు శాపంగా మారి రోగాల బారిన పడి ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. మరోవైపు జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు ఆరోగ్య సూత్రాలపై ప్రజలకు వివరించాలని సింగర్ కొండ తెలిపారు. అధికారులు నిర్లక్ష్యం వహిస్తే భవిష్యత్తులో ప్రజలు అనారోగ్యం పాలై తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన చెప్పారు. జిల్లా కలెక్టర్ స్పందించి మున్సిపల్ పంచాయతీ శాఖ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చి ప్రతిరోజు పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా జరిగేలా చూడాలని కోరారు.

# మండల విద్యాశాఖ కార్యాలయంలో మారని ఎంఈఓ పేరు

**బేస్తవారిపేట, పెన్ పవర్ జూలై 20**

బేస్తవారిపేట మండల విద్యాశాఖ అధికారి వారి కార్యాలయంలో ప్రస్తుతం పని చేస్తున్న మండల స్థాయి విద్యాశాఖ అధికారులుపేర్లు గత ఆరు నెలలుగా అలానే ఉంచారు. గతంలో ఇక్కడ పనిచేసిన జింకా వెంకటేశ్వర్లు బదిలీపై గిద్దలూరు మండల విద్యాశాఖ అధికారిగా పది నెలల క్రితం బదిలీ అయ్యారు. అనంతరం ప్రభుత్వం ఒక్కొక మండలానికి ఇద్దరు మండల విద్యాశాఖ అధికారులను నియమించింది. బేస్తవారిపేట మండల విద్యాశాఖ అధికారులుగా ఇద్దరు అధికారులను అప్పటి ప్రభుత్వం బేస్తవారిపేట మండలవిద్యాశాఖ అధికారి-1 బొర్రా కాశయ్య ను, బేస్తవారిపేట మండల విద్యాశాఖ అధికారి 2 గా చెగిరెడ్డి వెంకటరమణారెడ్డిని ప్రభుత్వం నియమించింది. వారు బాధ్యతలు చేపట్టి ఆరు నెలలు అయినా విద్యాశాఖ అధికారి కార్యాలయము లోపల ఏర్పాటుచేసిన బోర్డులో ప్రస్తుతం ఉన్న వారి పేర్లు వ్రాయించలేదు. బదిలీపై వెళ్లినటువంటి జింకా వెంకటేశ్వర్లు పేరు మాత్రమే అక్కడ కనిపిస్తూ ఉంది. విద్యాశాఖ కార్యాలయానికి వివిధ పనులకు వచ్చినటువంటి ఉపాధ్యాయులతోపాటు, ప్రజలు బోర్డుపై ఉన్న పేరుని చూసి ఆశ్చర్య వ్యక్తం చేస్తున్నారు. ఎంఈఓ కార్యాలయంలో ఇద్దరు




అధికారులు ఉన్నప్పటికీ నేటికీ బదిలీపై వెళ్లిన వారి పేరును తొలగించకపోవడంతో ఇదెక్కడి చోద్యం అంటూ ఉపాధ్యాయులు, ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా బదిలీపై వెళ్లిన జింకా వెంకటేశ్వర్లు తొలగించి ప్రస్తుతం పని చేస్తున్న మండల విద్యాశాఖ అధికారులైన బుర్ర కాశయ్య మరియు చెగిరెడ్డి వెంకటరమణారెడ్డిల పేర్లు నమోదు చేయాలని ప్రజలతోపాటు ఉపాధ్యాయులు కోరుచున్నాను.

# శ్రీశైలం ధర్మపదం కార్యక్రమంలో బంగారు నంది పురస్కారం అందుకున్న బుచ్చేశ్వరావు..




**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, జులై,20.**

దేవాదాయ ధర్మాదాయ శాఖ శ్రీశైలం ధర్మ పదం కార్యక్రమంలో గురువారం రాత్రి జరిగిన కూచిపూడి నృత్య సమ్మేళనం కార్యక్రమంలో భాగంగా లిటిల్ చాంప్స్ అకాడమీ ఆఫ్ ఇండియా సెక్రెటరీ బుచ్చెస్వరావు బంగారు నంది పురస్కారం అందుకున్నారు.దేవాలయ సమాచార పౌర సంబంధాల సహాయ అధికారి శివారెడ్డి, దేవాలయ నిర్వాహకులు చేతుల మీదుగా బంగారు నంది పురస్కారం అందుకున్నారు.కూచిపూడి నృత్య సమ్మేళనం పలు ప్రాంతాలలో ప్రదర్శన చేయిస్తూ ఎంతో మంది చిన్నారులకు వేదికపై ఆకట్టుకునేలా కూచిపూడి వైభవాన్ని ప్రదర్శన చేయించడంలో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును పొందారు.లిటిల్ చాంప్స్ అకాడమీ ఆఫ్ ఇండియా ద్వారా చిన్నారుల్లో ఉండే సృజనాత్మకతను వెలికితీస్తూ ఎంతోమందికి అవకాశం కల్పిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో పలుచోట్ల కూచిపూడి ప్రదర్శనలు ఏర్పాటు చేస్తూ చిన్నారులకు పురస్కారాలు, మెమెంటోలు,సర్టిఫికెట్లు అందజేస్తున్నారు.అంతేకాకుండా చిన్నారుల్లో ఉండే సిజనాత్మకతను వెలికితీస్తూ వారిలో ఉండేటువంటి పట్టుదలను కూచిపూడి వైభవాన్ని ప్రదర్శన చేయించడంలో వారు చేస్తున్న కృషి ప్రశంసనీయం.ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని పలు ప్రాంతాల్లో చిన్నారులచే వారు ఏర్పాటుచేసిన కూచిపూడి నాట్య సమ్మేళనం కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.బాల్యం నుండే చిన్నారులకు ధర్మ పదం పట్ల అలాగే మన హిందూ సాంప్రదాయాల పట్ల వారిలో ఉత్తేజితను కలిగిస్తూ కూచిపూడి వైభవాన్ని దశ దిశలా వ్యాపింప చేయటంలో వారు చేస్తున్న కృషి ప్రశంసనీయమని పలువురు అభినందించారు.కూచిపూడి వైభవాన్ని ప్రతి ఒక్కరు ప్రోత్సహించాల్సిన అవసరం ఉన్నదని అకాడమీ ఆఫ్ ఇండియా సెక్రెటరీ బుచ్చేశ్వరావు అన్నారు.మన సంస్కృతిని సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అందుకోసం అందరూ ముందుకు రావాలని కోరారు.తల్లిదండ్రులు కూడా చిన్నారుల్లో ఉండే ఆసక్తిని గుర్తించి వారికి కూచిపూడి భరతనాట్యం లాంటి నాట్యాలను చిన్నప్పటినుండి నేర్పించాలని కోరారు.శ్రీశైల మల్లన్న ఆశీస్సులతో ధర్మపథం కార్యక్రమంలో భాగంగా ఇదే వేదికపై పురస్కారం అందుకోవటం చాలా సంతోషంగా ఉన్నదని అన్నారు.భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేసేందుకు నాకు మనోధైర్యాన్ని ఇచ్చిందని అన్నారు.ఈ కార్యక్రమంలో నా వెంట ఉండి నాకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.ప్రతి ఒక్కరిలో సేవాభావం ఉండాలని అప్పుడే మంచి సంస్కృతి సాంప్రదాయాలు కూడా చిన్నారులకు నేర్పించడం సాధ్యమవుతుందని అన్నారు.ఇక్కడ కూచిపూడి వైభవాన్ని నాట్యసమ్మేళనం ఏర్పాటు చేయడంలో సహకరించిన దేవాదాయ ధర్మాదాయ శాఖ వారికి కృతజ్ఞతలు తెలిపారు.హిందూ ధర్మాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉన్నదని అన్నారు.ఒంగోలు,చిలకలూరిపేటకు చెందిన చిన్నారులు ఒంగోలుకు చెందిన నాట్య గురువు డాక్టర్ పావని చైతన్య ఆధ్వర్యంలో శివ సాయి నాట్యాలయమునకు చెందిన చిన్నారులు అలాగే చిలకలూరిపేటకు చెందిన నాట్య గురువు ఆళ్ల నాగ తులసీ శ్యామలా ఆధ్వర్యంలో శ్రీ నవదుర్గ నాట్య ధార్మిక చిన్నారులు కూచిపూడి నృత్య సమ్మేళనం అందరినీ ఆకట్టుకున్నదని అన్నారు.ఈ అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి బుచ్చేశ్వ రావు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ మద్దాలి మాధవరావు మరియు నాజీర్ అహ్మద్, డాక్టర్ బి నాగరాజు మరియు ఏ.రామచంద్ర మరియు ఎస్.శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# 86,87వ వార్డ్ లో ఉమ్మడి పంప్ హౌజ్ పరిశీలించిన రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్







**గాజువాక పెన్ పవర్, జూలై 20**

మంచినీటిలోకి పరిశ్రమల యొక్క వ్యర్థాలు కలవడంతో అధికారులతో చర్చించి సమస్యను పరిష్కరిస్తాం అని బోండా జగన్ అన్నారు. జీవీఎంసీ 86 87 వార్డు సిద్ధార్థ నగర్ కు ఆనుకొని ఉన్న పంప్ హౌస్ ను పరిశీలించిన రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పంప్ హౌస్ కి ఆనుకొని ఉన్న చిన్న చిన్న పరిశ్రమల నుంచి విడుదల చేసే వ్యర్థాలు రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షం నీటితో కలిసి పంప్ హౌస్ లోకి చేరుకొని ఆ వ్యర్థపు నీరు మంచినీటి ట్యాంకులోకి చేరుకొని కాలుష్యం అయిందని, ఇది గమనించిన పంపు హౌస్ సిబ్బంది ప్రజలకు సరఫరా చేయడం అపారని, ఈ విషయంపై అధికారులతో చర్చించి తక్షణమే చర్యలు తీసుకుంటామని అన్నారు .ఈ కార్యక్రమంలో వార్ అధ్యక్షుడు రాజన్ రాజ్, దుగ్గపు రాజేంద్రప్రసాద్, జాన్ రమేష్, సచివాలయం సిబ్బంది, పంపు హౌస్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి ఆలయంలో భారీ అన్న సమారాధన





**గాజువాక: పెన్ పవర్ , జూలై 20**

జీవీఎంసీ 65వ వార్డ్ వాంబే కాలనీ గరుడాద్రి కొండపై వెలసిన కలియుగ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో భారీ అన్న సమారాధన జరిగినది. కె.వీర వేణి కుమారుడు సూరిబాబు, ధనలక్ష్మి ఆర్థిక సహాయంతో అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆలయ కమిటీ నిర్వాహకులు చేతుల మీదుగా అన్న ప్రసాదాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ స్వామివారి కరుణాకటాక్షాలు ప్రజలు అందరిపై ఉండాలని వెంకటేశ్వర స్వామి వేడు కొందామని అన్నారు. ఆలయ అభివృద్ధి కోసం విరాళాలు ఇచ్చే దాతలు ఆలయ కమిటీ వారిని సంప్రదించాలని కోరారు. 22వ తేదీ జులై 2024 సోమవారం నాడు శ్రావణి నక్షత్రం వెంకటేశ్వర స్వామి పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని, భక్తులందరూ విచ్చేసి స్వామివారి ఆశీర్వాదం, కృపా,కటాక్షాలు పాత్రులు కాగలరని కోరారు . పొందురి రామారావు,సత్యవతి,పందురి అరుణ, శరగడం సావిత్రమ్మ, వెంకటలక్ష్మి, చిన్నమ్మలు, లక్ష్మమ్మ,కాంతమ్మ, చిట్టమ్మ, మంగమ్మ, గుంటా పద్మ, వరలక్ష్మి, ఈశ్వరమ్మ, కన్నురి భవాని, కొలిపాక వరలక్ష్మి, భవాని, సంతోష్,ఉషారాణి, గరికీ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com